




ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మెయిన్ బజార్‌లోని మూడు ఎరువులు షాపులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రూ. లక్ష 28 వేల రూపాయలు విలువైన ఎరువులను స్వాధీనం చేసు కున్నట్లు కావలి ఎడిఎ నాగరాజు తెలిపారు. ఎరువులకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో లైసెన్సులో రద్దు చేస్తామని వ్యాపారులని హెచ్చ రించారు సుబ్రహ్మ ణ్యేశ్వర ఫర్టిలైజర్స్ శ్రీ సత్యనారాయణ ఫర్టిలైజర్స్ బాలాజీ ఫర్టిలైజర్స్ ఎరువులు షాపుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఒడల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ఇరువులకి సంబంధించిన ఎలాంటి రసీదులు లేకపోవడంతో ఆ కంపెనీ ఎరువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు కందుకూరు ఎడి అబ్దుల్ రహీం గుడ్లూరు మండలం వ్యవసాయ అధికారి రవికుమార్ తనిఖీల్లో పాల్గొన్నారు



నాలుగో సింహం నిద్రలేచిందా..!

ప్రశాంతంగా ఉండే నెల్లూరులో దొంగతనాలు... దోపిడీలు.. రౌడీ మూకల ఆగడాలు...హత్యలు...బెదిరింపులు...రోడ్డుమీద తాగుబోతుల హల్‌చల్... గంజాయి.. హెరాయిన్... మత్తుపదార్థాలతో రాష్ట్రంలోనే నెల్లూరు ప్రతిష్ట దెబ్బతింది...ఇంతా జరుగుతున్నా పోలీసుల మెతక వైఖరి...రాజకీయ నాయకుల సిఫార్సులతో మౌనం....మనకెందుకులే నాలుగు రోజులుండి వెళ్లిపోతాం.. అనే ధోరణి.. ఇది కాకుండా పోలీసుల పోస్టింగ్‌ల విషయంలో రాజకీయ జోక్యం.. సమర్థ అధికారికన్నా...తమకు అనుకూలమైన అధికారులకు సిఫార్సులు లేఖలు.. అంతా కలిపి నెల్లూరు పోలీసుల ప్రతిష్ట దిగజారిపోయింది..ఇటీవల జరిగిన పరిణామాలతో ఇప్పుడు మూడో సింహం నిద్రలేచినట్లు కనిపిస్తోంది. ఎస్‌పి కృష్ణకాంత్ కాస్త స్పీడ్ పెంచారు. రౌడీమూకలు, నేరస్తులు, ఆకతాయిలు.. మత్తుబాబులపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలిసింది. అందుకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం సపోర్టు చేయడంతో కాస్త నేరస్తులు తొకముడిచినట్లు కనిపిస్తోంది.

-నేరస్థులపై ప్రత్యేక నిఘా
-రాజకీయ రౌడీలకు అరదండాలు
-ఉన్నతాధికారుల ఆదేశాలతో స్పీడ్
-కాస్త తగ్గుముఖం పట్టిన ఆగడాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరం ఒకప్పుడు ప్రశాంతకు నిలయం.. కొద్ది రోజులుగా వరుస హత్యలు, దొంగతనాలు, దోపిడి, ఆకతాయిలు, దౌర్జన్యాలతో నెల్లూరు పేరు దెబ్బతింది. ఒకప్పుడు రాజకీయాలకు రౌడీలు దూరంగా ఉండేవారు. తెరవెనుక తమ పనులు చక్కబెట్టుకునేవారు. ఇటీవల కాలంలో రౌడీలు, గూండాలు అంతా రాజకీయ నేతల చెంత చేరారు. తొలుత కొత్త సినీమా టిక్కెట్లు, పోలీసు స్టేషన్‌లో కేసులంటూ ప్రారంభమైన బంధం బాగా ముడిపడింది. ఇంకేముంది. రాజకీయ నేతల అండ చూసుకొని నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా రౌడీ మూకలు రెచ్చిపోయారు..న్యితం ఎక్కడో ఒకచోట రౌడీలు హత్యలు, ప్రతి హత్యలు సాధారణ మయ్యాయి. కేసుల్లో నిందితులను పట్టుకున్నా రాజకీయ నేతల పోత్సహంతో పోలీసులు మనకెందుకు అనే ధోరణి ప్రదర్శించారు. ఇప్పుడు అది పెద్ద దుమారమే లేపుతోంది. గత వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీతో కలిసి పయనించిన రౌడీ మూకలు, ప్రస్తుత టిడిపితో కలిసి నడుస్తున్నాయి. రాజకీయ అండదండలు ఉండడంతో పోలీసులు చేతులు కట్టేశారు.కోర్టుల జోక్యం, పోలీసుల భయం లేకపోవడంతో ఇటీవల కాలంలో రెచ్చిపోయారు.

నాలుగో సింహం నిద్ర లేచిందా...!

నెల్లూరు శాంతిభద్రతలు దెబ్బతినడంతో రాష్ట్ర పభుత్వం, పోలీసు బాస్ సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. ఎస్‌పి కృష్ణకాంత్‌తో పలుమార్లు మాట్లాడిన తర్వాత నెల్లూరు నగరంలోని అరాచక శక్తులు ఆటకట్టించాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఇటీవల కాలంలో పోలీసులు స్పీడ్ పెంచారు. నగరంపై నిత్యం డ్రోన్లతో పర్యవేక్షణ చేస్తున్నారు. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని అధికారులు కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నారు. నిత్యం ఆయా స్టేషన్ల పరిధిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్‌పి ఆదేశాలతో డిఎస్‌పి సింధుప్రియతోపాటు, సిఐ, ఎస్ఐ, సిబ్బంది సాయంత్రం రోడ్ల మీదకు వస్తున్నారు. ఇద్దరు మహిళా అధికారులు ఎఎస్‌పి సౌజన్య, డిఎస్‌పి సింధుపియ కాస్త దూకుడుగా వ్యవహరిస్తున్నారు. సిబ్బందికి ధైర్యం చెప్పి నేరస్తుల ఆటకట్టించడమే ప్రథమ కర్తవ్యంగా చెప్పినట్లు తెలిసింది. అన్ని ప్రాంతాల్లో పోలీసులు మీటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ధైర్యం చెబుతున్నారు. కాలేజ్‌ల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. గంజాయి, హెరాయిన్, ఇతర మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టం, విద్యార్థుల భవిష్యత్ గురించి చెప్పి కొంత మార్పు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నగరంలో ఉండే రౌడీ షీటర్లుకు అనేక సార్లు హెచ్చరికలు జారీ చేశారు. ఎక్కడైనా దౌర్జన్యాలు, అరాచకాలు చేస్తే పోలీసులు తనదైన పద్ధతిలో సర్దుబాటు చేస్తున్నట్లు తెలిసింది. నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా ప్రజా ప్రతినిధులు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు మద్దతు పలికారు. నేరాలు తగ్గుముఖం పట్టేలా తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని డిఎస్‌పిలు ఎంఎల్‌ఎలను కోరినట్లు తెలిసింది. అందుకు వారు సపోర్టు చేయడంతో చకచక ఏర్పాట్లు సాగిపోతున్నాయి. ప్రజలు సమాచారం ఇచ్చినా వెంటనే స్పందించేలా పోలీసు శాఖ సిస్టమ్ తయారు చేసినట్లు తెలిసింది. ఇటీవల వరుస ఉద్రిక్తతలతో కాస్త వెనుక పడ్డారు. కాకాణి అరెస్ట్, కోవూరులో ప్రసన్నకుమార్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి వివాదం, క్రిమినల్ శ్రీకాంత్ ఉదంతం ఇలా వరుస సంఘటలు జరగడంతో పోలీసుల దృష్టి దానిపై మళ్లింది.



ఎస్‌పి కృష్ణకాంత్

రౌడీమూకలు గప్...చిప్ ..!

జిల్లాలో పోలీసులు స్పీడ్ పెంచడంతో రౌడీ మూకలు, ఆకతాయిలు, నేరస్తులు తొక ముడిచినట్లు సమాచారం. పోలీసులు పదేపదే కౌన్సిలింగ్ పేరుతో పోలీసు స్టేషన్‌కు పిలుస్తుం డడంతో పరారయ్యారు. నెల్లూరు రూరల్ నియోజ కవర్గ పరిధిలో రౌడీ మూకలు ఇటీవల కాలంలో రెచ్చిపోయాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న వేదాయపాళెం సిఐ శ్రీనివాసరావు కాస్త దృష్టిపెట్టి, కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఇపుడు ప్రశాంత వాతావరణ నెలకొన్నట్లు కనిపిస్తోంది. జిల్లా వ్యాపితంగా రాజకీయ వివాదాలు మినహా ఇతర అంశాల్లో పోలీసులు తీసుకుంటున్న చర్యలు కాస్త మంచి ఫలితాలు ఇచ్చినట్లు కనిపిస్తున్నాయి. పోలీసులు మరింత దృష్టిపెడితే నెల్లూరు ప్రశాంతకు నిలయంగా మారుతుందనడంతో సందేహం లేదం టున్నారు. పోలీసు బాస్ కింది సిబ్బందికి ఫుల్ పవర్స్ ఇస్తే నేరాలు అదుపులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ప్రజలతో మాట్లాడుతోన్న ఎఎస్‌పి సౌజన్య, డిఎస్‌పి సిందుప్రియ

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఎపి కౌలు రైతు సంఘం - 29న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఆదివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గుర్నాదం, జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్‌లు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదిన కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని రైతాంగ సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఐఎబి సమావేశం నిర్వహించిన సమయంలో జిల్లాలో 3,50,000 ఎకరాల భూమిలో వరిపంట సాగుబడి చేసుకొనేందుకు అవస రమైన మేరకు నీటిని సరఫరా చేయాలని అధికార యంత్రాంగం ప్రకటించిందన్నారు. పంట సాగుబడికి అవసరమైన మేరకు ప్రభుత్వం నీటిని సరఫరా చేస్తుంది కదా అని రైతులు వరి పంట సాగుబడి చేసి 10 లక్షల పుట్లు మేరకు ధాన్యం దిగిబడి చేశారన్నారు. అయితే ఎన్నో కష్టనష్టాలకు ఎదురొడ్డి పండించిన పంటను రైతులు అమ్ముకొనేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దిక్కుతోచని స్థితికి రైతాంగం చేరుకుందన్నారు. ఒక ప్రక్క కూటమి ప్రభుత్వం తాము రైతుల పక్షపాతులమని, రైతాంగ శ్రేయస్సు కోసం తాము పనిచేస్తామంటూ ప్రకటనలు మాత్రం చేస్తురే తప్ప ఆదిశగా చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమౌతున్నా రన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేమని జాయింట్ కలెక్టర్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి మాట్లాడుతూ రైతాంగాన్ని, కౌలు రైతులను ఆదుకోలేని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్పుకోవడంలో అర్థం లేదన్నారు. జిల్లా అధికారులు, పాలకులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కౌలు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం నాయకులు

కరేడు ఉద్యమంపై విజయవాడలో సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు

విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశంలో కరేడులో భూసేకరణకు వ్యతిరేకంగాజరుగుతున్న ఉద్యమం పై ప్రభుత్వం విధించిన నిర్బంధాన్ని ఏ విధంగా ఎదుర్కొని ఉద్యమాన్ని నడిపించిన విధానం పై సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె . అజయ్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు. భవిష్యత్ లో ఉద్యమాన్ని ఎలా నడపాలో హై కోర్టు అడ్వకేట్ మాధవరావు వివరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి వడ్డే. శోభ నాద్రేశ్వరరావు ఐలు జాతీయ ప్రధాన కార్యదర్శి సుంకర. రాజేంద్ర ప్రసాద్ గుడ్లూరు సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు,ఉలవపాడు సిపిఎం నాయకుడు జివిబి కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

తెలుగు భాషను ప్రోత్సహించాలి

మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

నెల్లూరు : తెలుగు భాష ను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంఎల్‌ఎసి విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం తెలుగు భాష దినోత్సవ సందర్భంగా నెల్లూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అమ్మ భాషకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పుస్తకాలు తెలుగులో రావాలన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న అధ్యాపకురాలు కె.కరుణశ్రీ కళాశాలల్లో తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.కార్యక్రమానికి ఇనమన మెల్లోరి నాగరాజా రావు అధ్యక్షత వహించగా నె రసం ప్రధాన కార్యదర్శి డా పాతూరి అన్నపూర్ణ సభా. నిర్వహణ చేశారు. తూమాటి సంజీవ రావు రచించిన విశిష్ట తెలుగు దర్శనం గ్రంథావిష్కరణ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తెలుగు భాషపై నత్యాలు,పాటలు ప్రదర్శించారు. పలువురు కవులు కవితలను చదివి వినిపించారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న విటపు బాలసుబ్రమణ్యం



డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు

గొలగమూడి రోడ్డు ప్రాంతంలో సిఐటియు, డివైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి రమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెంకటాచలం మండలంలోని గొలగమూడిలో శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన కార్యక్రమం ఆగస్టు 24న మహోత్సవం నిర్వహిస్తారన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వస్తారన్నారు. వారి కోసం సిఐటియు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేశారు. జిల్లా సిఐటియు నాయకులు గోగుల శ్రీనివాసులు, మండల నాయకులు ఓడూరు కష్ణయ్య, గుండాల ఇరగలయ్య, తుమ్మతాటి వెంకయ్య, బిక్కి రవి, తలారి దేవదానం తదితర నాయకులు పాల్గొన్నారు.

గొలగమూడి వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా, డి. వై. ఎఫ్. ఐ ఆధ్వర్యంలో కె.ఎస్.ఆర్ వాటర్ ప్లాంట్ అధినేత కొట్టంరెడ్డి సుదీష్‌రెడ్డి సహకారంతో జక్కా వెంకయ్య నగర్ మెయిన్ రోడ్డులో యాత్రికులకు చల్లటి నీటిని అందజేశారు. డి.వై. ఎఫ్. ఐ రూరల్ కార్యదర్శి గోనుచైతన్య, డివైఎఫ్ఐ కార్యదర్శి వర్గ సభ్యులు దేవతాటి రాజ , రూరల్ కమిటీ సభ్యుడు రోషన్ జడ్డా బాపనయ్య, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాదు, పెంచల నరసయ్య, ఒంగోలు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



డిఎస్‌పి కార్యాలయం వద్ద కాకాణి

డిఎస్‌పి ఎదుట 'కాకాణి' హాజరు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం నెల్లూరు రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు వద్దహజరైయ్యారు. 85 రోజులు రిమాండ్‌లో ఉన్న ఆయనకు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అందులో భాగంగా ప్రతి ఆదివారం స్థానిక డిఎస్‌పి వద్ద కనిపించాలని ఆదేశాలిచ్చింది. అందులో భాగంగా ఆయన మధ్యాహ్నం 12 గంటల సమయంలో మూలాపేటలోని డిఎస్‌పి కార్యాలయానికి వచ్చారు. అక్కడ సంతకం పెట్టి వెంటనే వెళ్లిపోయారు. మీడియా స్పందించాలని కోరినా ఆయన స్పందించలేదు. కోర్టు పరిధిలో ఉన్నందున కేసు గురించి ఏమీ మాట్లాడ కూడదని తెలిపారు. నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టకూడని ఉన్న తీర్పు నిచ్చింది. కోర్టును ఆశ్రయించడంతో శనివారం సడలింపు ఇచ్చింది. ఆయన ఇంటికి చేరిన విషయం తెలిసిందే.

వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ పరిధిలోని 25 వ డివిజన్ బుజబుజ నెల్లూరు ఎగువ ప్రాంతంలో ఉన్న వాటర్ ప్లాంట్ ను పునరుద్ధరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం గత కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మత్తులకు గురై శిథిలావస్థ స్థితికి చేరుకుంటున్న వాటర్ ప్లాంట్‌ను సిపిఎం 25 డివిజన్ శాఖ సందర్శించి, అనంతరం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కే .పెంచల నరసయ్య మాట్లాడుతూ దాదాపు 20వేల మంది ప్రజల దాహార్తిని తీర్చే వాటర్ ప్లాంట్ బుజబుజ నెల్లూరు లో నిరుపయోగంగా దర్శనమిస్తుందన్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేసి 25వ డివిజన్ పరిధిలోని ప్రజలకు మినరల్ వాటర్ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు గురైందన్నారు. చెడిపోయి నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌కు రిపేర్లు చేయించి వినియోగంలోకి తీసుకోచ్చి ప్రజల దాహార్తి తీర్చాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయకపోవడం దారుణ మన్నారు. ఆ ప్రాంతంలో మరమ్మత్తులకు గురైన వాటర్ ప్లాంట్‌ను బాగుచేయకుండా, పూర్తిగా తుప్పుపట్టిపోయిన అనంతరం ఆ స్థలాన్ని ఆక్రమించుకోవాలని కొంత మంది భూ కబ్జాదారులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల యొక్క దాహార్తిని తీర్చే వాటర్ ప్లాంట్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 25 డివిజన్ శాఖ కార్యదర్శి కే కష్ణమూర్తి సోమవరపు వెంకయ్య. ఏ తిరుపాల్. యు శ్రీనివాసులు. బాలకష్ణ. ఆదాం. సుమంత్ . గంగాధర్. పెంచలయ్య. ఈశ్వరయ్య. తదితరులు పాల్గొన్నారు



వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న నాయకులు

ఘనంగా ఓనం వేడుకలు

కలెక్టర్ ఆనంద్ హాజరు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మళయాళులకు అత్యంత ముఖ్యమైన ఓనం పడుగ వేడుకగా ఆదివారం నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్లో మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ఓనం పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. అలాంటి పండుగ నిర్వహించడం ఆనందకరంగా ఉందన్నారు. తాను పుట్టిన కేరళలో కాలేజీ సమయంలో మలయాళంలో మాట్లాడని, ఉద్యోగ రిత్యా వివిధ ప్రాంతాల్లో పనిచేసేస సమయంలో మాట్లాడే అవకాశం దక్కలేదన్నారు. దాదాపు 10 ఏళ్ల తర్వాత నెల్లూరు టౌన్ హాల్ లో కేరళ ప్రజలను ఉద్దేశించి మలయాళం లో మాట్లాడే అవకాశం దక్కిందన్నారు. నెల్లూరు జిల్లాలో కేరళీయులు అనేక సేవా కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉన్నారన్నారు. ఈ పండుగకు కలెక్టర్ ప్రత్యేక ఆక్షరణ నిలిచారు. కేరళ సాంప్రదాయ దుస్తులు పంచెకట్టుతో ఆయన హజరైయ్యారు. 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కష్ణారెడ్డి మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా ఓనం పండుగ వేడుకల్లో తాను పాల్గొంటున్నాను అన్నారు. అనేక రంగాల్లో వత్తుల్లో కేరళీయులు ఉన్నారని వారు ఎంతో నమ్మకమైన వ్యక్తులని పేర్కొన్నారు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్ టీజీ గోపి ,కార్యదర్శి మధు, ట్రజరర్ సిద్ధోష్ చైర్మన్ మురుగన్, ఐమా జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నందకుమార్ ఏపీ అధ్యక్షుడు చాచాపాన్, జాన్సన్, శ్రీ కుమార్ నాయర్ , దోర్నాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు. కేరళ సాంప్రదాయాలను అతిథులు ఆసక్తిగా తిలకించారు...



వేడుకలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆనంద్

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

పేదవారి సహాయార్థం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో ఆదివారం ప్రతి ఇంటిలో బట్టలు పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందించడం జరిగింది.సంస్థ నిర్వాహ కులు అందరూ కలిసి ఆ బట్టలని ఉలవపాడులోని కోటిరెడ్డి కుంటలో నివాసం ఉండే వద్దులకు, పిల్లలకు బట్టల అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించారు. ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషఉద్దీన్,యండి అష్వాక్ పాల్గొన్నారు.



నెల్లూరులో కార్డన్ సెర్చ్

113 బైకులు, 7 ఆటోలు స్వాధీనం

నెల్లూరు : నెల్లూరు టౌన్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఏఎస్‌పి సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి పి.సింధుప్రియ సంయుక్త ఆధ్వర్యంలోకార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఆదివారం చిన్న బజార్, నవాబ్ పేట, సంతపేట, దర్గామిట్ట, వేదాయపాలెం, బాలాజీ నగర్ ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటిని క్షుణంగా తనిఖీలు చేసి ఆయా ఇళ్ల వద్ద ఉన్న బైకులు, ఆటోలకు సంబంధించిన కాగితాలను పరిశీలించారు. 6 పోలీస్టేషన్ల పరిధిలో 350 మంది సిబ్బందితో నిర్వహించిన ఈ ఆపరేషనలో మొత్తం 113 బైకులు, 7 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. ఈపోలీసు అధికారులు మీడియాతో మాట్లాడుతూ సామాన్య ప్రజలలో ధైర్యం పెంచుతూ, పోలీసు వ్యవస్థపై విశ్వాసం కలిగించడానికి, అసాంఘీక కార్యకలాపాలను అడ్డుకట్ట చేసే లక్ష్యంతో ఈ ఆపరేషన్స్ చేపట్టామన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. ఆదివారం కందుకూరు లో ఉద్యోగం చేసి ప్రస్తుతం గుంటూరు పట్టణం లో స్థిర నివాసం ఉంటున్న పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొత్తూరి శ్రీనివాసరావు, భార్య వెంకట గౌరీ ప్రసన్న రూ 25001,వారి కుమార్తె కనక దుర్గ సాయి సింధూర, అల్లుడు కోసూరు వెంకట సత్య రాహుల్, మనుమరాలు చిరంజీవి సరయు రూ 25001 మంచిరాజు వెంకట మురళీమోహన్ ద్వారా అమ్మవారి దేవాలయం అనివేటి మండపం నిర్మాణం కోసం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లుకు అందజేశారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

భూములకు దారి చూపాలి..

ప్రజాశక్తి-కందుకూరు

పొలాలకు వెళ్లడానికి దాడి లేకుండా కందకం తవ్వి ఓ వ్యక్తి అడ్డుకోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దోబగుంట వద్ద ఉన్న పొలాలకు పోయే దారిని రాకపోకలు జరగకుండా గుంట తీసి అడ్డుకున్నాడు ఓ వ్యక్తి. వందల సంవత్సరాల నుంచి పొలాలకు వెళ్లే దారిని ఒక వ్యక్తి అడ్డంకేకల్పించడంతో వందలాది మంది రైతులు తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నారు. ఆ దారిన రాకపోకల సాగించడానికి ఆ మార్గంలో ఉన్న పొలాల రైతులందరూ ఎంచక్కా దారిని వదులుకొని ఉపయోగం చుకుం టున్నారు. వందల సంవత్సరాల నాటి దారిని అడ్డుకొని ఇతరులను ఇబ్బంది పెట్టి ఆనందం పొందుతున్న ఆ వ్యక్తి చర్యను అందరూ చితక్కరిం చుకుంటున్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని దారి చూపాలని రైతులు కోరుతున్నారు.



కందకం తవ్విన దృశ్యం



ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలోని గంగిరెడ్డిపల్లిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేఅవుట్లను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులు సకాలంలో చెల్లిస్తామని లబ్ధిదారులు భయాందోళన చెందొద్దన్నారు. సకాలంలో మంజూరైన ఇళ్లను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం దుత్తలూరు మండలంలో జరిగిన ఇసుకపై గోదామును పరిశీలన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్ఛార్జి డిఇ మీరాన్, వర్క్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన లేబర్కోడ్లతో హక్కులు హననం

ప్రజాశక్తి-కోవూరు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు టి వి వి ప్రసాద్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన కొత్త లేబర్ కోడ్లతో కార్మిక హక్కులు కరిగిపోతున్నాయని, నిరుద్యోగం పెరిగి యువత రోడ్డున పడుతున్నారని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కోవూరులోని సీతాపోలయ్య భవనంలో ఆదివారం సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ ప్రధాన అతిథిగా హాజరై కార్మిక సమస్యలపై ఆవేశభరితంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు దేశవ్యాప్తంగా కార్మికవర్గాన్ని కుంగదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన కొత్త లేబర్ కోడ్లతో కార్మిక హక్కులు కరిగిపోతున్నాయని, నిరుద్యోగం పెరిగి యువత రోడ్డున పడుతున్నారన్నారు. భద్రత, కనీస వేతనాలు, సామాజిక హక్కులు కోల్పోతున్న తరుణంలో కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల సమస్యలను విస్మరించకుండా స్పందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ఉపయోగించి ప్రమాద బీమా, వైద్య సదుపాయాలు, వృద్ధాప్య పెన్షన్ వంటి సంక్షేమ పథకాలను తక్షణం అందించాలని డిమాండ్ చేశారు. తరువాత నూతనంగా 13మంది సభ్యులతో కమిటీను ఏర్పరచారు. అధ్యక్షుడిగా వి.సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా పి.హరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్మిక సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు కొత్త కమిటీ కృషి చేస్తుందని నమ్మకాన్ని పాల్గొన్న నాయకులు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, అల్లాడి గోపాల్, ఏలూరు సుజాతమ్మ, అబ్రోజ్, ఖాజావలి, చెన్నయ్య, చెంచురామిరెడ్డి, పాతిమా, పాపయ్య, విజయ్ కుమార్, చాంద్ బాషా, ఎస్కేని తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘం 5వ మహాసభ

ప్రజాశక్తి-దగదర్తి



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

దగదర్తి మండల రైతుసంఘం 5 మహాసభ ఆదివారం నారాయణపురం గ్రామంలో జరిగింది. సభకు గొల్లపల్లి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. సంఘం మండల కార్యదర్శి గోపసాని రమేష్ కార్యకలాపాలు నివేదిక పెట్టారు. ముఖ్యఅతిథులుగా రైతుసంఘం జిల్లా అధ్యక్షు, ఉపాధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, చంద్ర రాజగోపాల్ పాల్గొన్నారు. స్థానిక రైతు నాయకుడు చల్లా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. దీర్ఘ కాలంగా పూర్తి కాకుండ ఉన్న దగదర్తి మంగమూరు -కాలువ పూర్తి చేయాలని, 2 కొనుగోలు కేంద్రాలు తెరిచి రెండోకారు పంటను ప్రభుత్వమే కొనాలని 3 వ్యవసాయానికి గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించరాదనీ ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మాణాలు చేసింది. ప్రభుత్వం కదలకపోతే సంఘం చేసే ఆందోళనలలో మండలంలోని రైతులు పాల్గొనాలని సభ కోరియింది. డిఎం ఛానల్ వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



'మంచి మాట' కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతినెలా మంచిమాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో రామాయణంలో రావణవధకు కారణమైన పాత్రలు సమాజం నేర్చుకోవాల్సిన పాఠం గురించి తెలిపారు. తెలుగు భారతి సేవాసమితి ఉపాధ్యక్షులు అచ్చోలు నరసింహారెడ్డి ప్రధాన వక్తగా మాట్లాడారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బారాయుడు, ప్రధానకార్యదర్శి అన్నపురెడ్డి పెద వేంకటరెడ్డి, గౌరవాధ్యక్షులు అంకినపల్లి గోవిందరెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు తెలుగు భారతి సేవాసమితి ప్రతినిధులు యానాదిరెడ్డి, కె.వి.శేషారెడ్డి, వెలిశెట్టి నారాయణ రావు, రామయ్య స్వామి, జి.రామిరెడ్డి, రామమోహన్ రెడ్డి, ఓంకారం శ్రీనివాస రాజు, కి.రవీంద్ర కుమార్, ఎన్.వెంకయ్య, శ్రీనివాసులు, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



తెలుగు భారతి సేవాసమితి ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెద వేంకటరెడ్డి గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సందర్భంగా ఆరు గజల్ పుస్తకాలు ఒకేరోజు వేదిక మీద ఆవిష్కరణలో అందులో ప్రధాన కార్యదర్శి భాగస్వామ్యం ఉండడం వల్ల తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించిన శుభ సందర్భంగా ఆయనకు తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం జరిగింది. కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బారాయుడు, గౌరవాధ్యక్షులు అంకినపల్లి గోవిందరెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, ప్రతినిధులు ఎస్.యానాదిరెడ్డి, కె. వి శేషారెడ్డి, వెలిశెట్టి నారాయణ రావు, గోపిరెడ్డి రామిరెడ్డి, రామమోహన్రెడ్డి, కలిశెట్టి రవీంద్రకుమార్, ఎన్.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



కరాటేతో రక్షణ

ప్రజాశక్తి-బిట్రగుంట : విద్యార్థినీ విద్యార్థులకు ఆత్మరక్షణకు కరాటే చాలా అవసరం అని పిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం విద్యార్థులు కరాటే క్లాసులను ఇంటర్నేషనల్ కరాటే మాస్టర్ రవిగాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భారాన్ని గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, స్పర్శన్ రాజ్ ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడామైదానంలో పిల్లలకు ఉచితంగా కరాటే క్లాసులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీ మెకానిక్, పాలకుర్తి గురవయ్య ప్రత్యేక ట్రీట్ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుట్టుబోయిన బ్రహ్మానందం పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జీవన్ కుమార్, సత్యనారాయణ, శేఖర్, రమణారెడ్డి, కరస్పాండెంట్లు హరిబాబు, మనోహర్ నాయుడు, అశోక్, శ్యాంసుందర్, విశ్రాంతి ఉద్యోగులు, పిల్లలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవి మంజూరు కావు.. పాత వాటికి బిల్లులు రావు..

- హౌసింగ్ సంస్థ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి
- దరఖాస్తు స్వీకరించిన ముందుకు కదలని ఫైల్
- ఏడాదిగా తప్పని ఎదురుచూపులు

ప్రజాశక్తి- సీతారాంపురం



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా ఇంటి నిర్మాణాలు చేసుకునేవారు దరఖాస్తులు పెట్టుకోవాలని గ్రామాలలో పెద్దఎత్తున ప్రభావితం చేశారు. దాంతో పేదలంతా తమతమ సొంత స్థలాల్లో నిర్మాణం చేపట్టేందుకు దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం ఆ ఫైల్ను ముందుకు జరపలేదు. ఫలితంగా దరఖాస్తులు అన్ని హౌసింగ్ శాఖలోని మూలుగుతున్నాయి. ఇంటి నిర్మాణం చేసి మధ్యలో నిలిచిపోయిన వాటికి బిల్లులు ఇస్తామన్నారు అవి పూర్తి స్థాయిలో అందకపోవడంతో మళ్లీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఇంటి నిర్మాణాలు మూలుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో దాదాపు 100కు పై ఇంటి నిర్మాణ నిధులు మంజూరు దరఖాస్తు పెట్టుకున్నారు. వాటి మాట పక్కన పెడితే వైసిపి ప్రభుత్వం నిర్మించిన వాటికి కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు పూర్తిగా డబ్బు చెల్లించలేదు. అంతలో ఆ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ గత ప్రభుత్వంలో మంజూరైన గృహాలకు గానూ లబ్ధిదారులు సొంత స్థలాలలో నూతనంగా గృహాలు నిర్మించుకుంటామంటే అటువంటి వారికి గానీ బిల్లులు చెల్లిస్తామని సిబ్బందికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. దాంతో నూతనంగా ఇంటి నిర్మాణం తీసుకున్న 100కు పైగా దరఖాస్తులు కార్యాలయానికి పరిమితమయ్యాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిల్లులు మంజూరు చేస్తుందని నమ్మకంతో ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు కొంతమంది అప్పులు చేసి పునాదులు కూడా తీశారు. ఇప్పుడు ఏడాది కావస్తున్న కొంత ఇంటి నిర్మాణానికి బిల్లులు మంజూరు ప్రక్రియ ముందుకు కదలక పోవడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. పైగా కొత్త ఇంటి కొత్త ఇంటి నిర్మాణం పనులు వేగవంతం కాకపోవడంతో అనేక అనుమానాలు దోవ తీస్తుందని విమర్శలు లేకపోలేదు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఎఎస్పేట



మండలంలోని చిరమణ గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్ట కాబడిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి సన్నిధిలో రాజవోలు సొసైటీ చైర్మన్ రాజవోలు సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి - శైలజ ఆధ్వర్యంలో శ్రీ పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా దేవాలయ పూజారి సురేష్ స్వామి నిర్వహించిన శ్రీ పోలేరమ్మ పూజా కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పేట సీనియర్ టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి దంపతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి దంపతులు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో ఆదివారం వ్యవసాయ కార్మికుల సంఘం 5వ మహాసభను కార్యక్రమాన్ని యానాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల తమ హక్కులను పొందేందుకు పోరాడాలని, ఉపాధి హామీ పనులను పటిష్టంగా అమలు చేయాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను ప్రజలకు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. బోగోలు సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై అధిక భారాన్ని మోపేందుకు ప్రభుత్వం చూస్తుందని, స్మార్ట్ మీటర్లను ఎవరు బిగించకు వద్దని సూచించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భాస్కర్, కార్యదర్శులు తుమ్మల వెంకయ్యను ఏడుగురు కమిటీ సభ్యులుగా నియమించారని తెలిపారు. యల్లాయపాళెంలో 5న జరిగే జిల్లా వ్యవసాయ కార్మిక సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి సీనయ్య, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్ రామయ్య, సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్ భాషా, భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యదర్శి బాదుల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సిఐటియు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



29న 'తెలుగుభాష దినోత్సవం'

ప్రజాశక్తి-కావలి

ఆదివారం 29న జరగనున్న 'తెలుగుభాష దినోత్సవం' సందర్భంగా కలయిక విజ్ఞాన కేంద్రం మిత్రబృందం ఆధ్వర్యంలో వారంవారం చర్చాగోష్టిలో భాగంగా అమ్మభాషను కాపాడుకుందాం !" అనే అంశంపై ఒక గంటపాటు చర్చ సాగింది. సి.శారద అధ్యక్షతన జరిగిన ఈ గోష్టిలో చన్నా వెంకట్రామయ్య, పెద్దవరపు మహేష్ బాబు, ఆకుల రమణయ్య, నక్కా సాయిరాం ప్రసాద్, ఎస్.రామచంద్రయ్య, బచ్చు వీరాస్వామి, కానుబోయిన గోపీకృష్ణ, గుండాపంతుల శ్రీనివాసరావు, జి.రాంప్రసాద్ ,ఉమాశర్మ , నల్లూరి రామకష్ణ , జి.లావణ్య లలిత, షేక్ ఫాతిమా, షేక్ బుష్రా, ఎం.రజనీకాంత్, కె.కవిత తదితర మిత్రులు పాల్గొని, అమ్మభాషను కాపాడుకునేందుకు ఏమి చెయ్యాలో తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఏ వస్తువును అయినా, వాడక పోతే అది పాడై పోతుందని, ప్రపంచ వ్యాప్తంగా 18 కోట్లమందికి పైగా 'అమ్మభాషగా తెలుగును మాట్లాడేవారున్నారని, అలాంటి తెలుగుభాషను మాట్లాడడం తగ్గిపోతూ యునెస్కో పేర్కొన్నట్లు, అమృతతుల్యమగు తెలుగుభాష 'మాతృభాషగా మారిపోగల ప్రమాదం' వస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా తాము పి-4 కింద దత్తత తీసుకున్న పాఠశాలలో 'తెలుగు పద్యపోటీ నిర్వహించి' తెలుగుభాషా దినోత్సవం జరిపి విజేతలకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుభాష ప్రత్యేకతను చాటే పాటలను, పద్యాలను ఉమాశర్మ, ఎస్.రామచంద్రయ్య, నల్లూరి రామకృష్ణ, పి.మహేష్ ఆలపించారు.


మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య

ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండల 3వ రైతు మహాసభ ఎంపిడిఒ ఆఫీస్ గెస్ట్హౌసింగ్ వద్ద నిర్వహించారు. ఈ మహాసభలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టడం లేదని జిల్లాలో అనేక చోట్ల వరికోతలు మొదలయ్యాయని తెలిపారు. కనీసం ప్రభుత్వం కానీ, అధికారులు కానీ రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. రైతులు కనీస మద్దతు ధర కోసం పోరాటం చేయాలన్నారు. యూరియా అందించడంలో రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతాంగం ఐక్య ఉద్యమాలు చేసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

అనంతరం 9మందితో రైతు సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షుడుగా అల్లంపాటి నరసింహ రెడ్డి, కార్యదర్శి ఎస్కె.సత్తార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు ప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం మండల నాయకులు గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్, తిరుపతి నాయుడు, సుబ్బారెడ్డి, మల్లెం కొండయ్య, రాజయ్య, నరసింహులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'సురవరం' మృతికి ప్రగాఢ సంతాపం

ప్రజాశక్తి-కావలి

భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 2 సార్లు లోక్సభ సభ్యునిగా అవిరళ కృషి చేసిన సురవరం సుధాకర రెడ్డి మృతిపై లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. 1942 మార్చి 25న మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రాపుపల్లి గ్రామంలో జన్మించిన సురవరం సుధాకర రెడ్డి విద్యార్థి ఉద్యమ అగ్రనేతగా, యువజన నేతగా జాతీయ స్థాయిలో కృషి చేసిన మహనీయులు అని కొనియాడారు. దేశవ్యాప్తంగా పేదలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేసి తన 83వయేటా అనారోగ్యంతో మరణించినారని తెలిపారు. భారత కమ్యూనిస్ట్ పార్టీలో అంచెలంచలుగా ఎదిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా 7సంవత్సరాల పాటు సేవలందించినారన్నారు. తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డిసురవరం సుధాకర రెడ్డికి బాబాయి కావడం విశేషం. వారివారసత్వ లక్షణాలను పునికి పుచ్చుకుని గొప్పస్థాయికి ఎదిగినారన్నారు. దేశ హితం కాంక్షించి దేశ రాజకీయాలలో క్రియాశీలకపాత్ర పోషించారన్నారు. ఎర్రజెండా చేతపట్టి జీవితాంతం ఉద్యమించిన మహానేతను దేశం కోల్పోయిందన్నారు. నేటి యువత సురవరం సుధాకర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రగతికి ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు.

రేషన్కార్డుల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి-ఎఎస్పేట



స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు కె.అనిల్ కుమార్ సిఎస్డిటి అజీజుల్లా ఖాన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎస్డిటి మాట్లాడుతూ మండలంలో 10591 రేషన్కార్డులు మొత్తం ఉన్నాయని, వాటికి సంబంధించి నూతనంగా కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్త కార్డులను 10470 మందికి మాత్రమే వచ్చి ఉన్నాయని, మిగతా 121 మందికి వివిధ కారణాలవల్ల ఆగి ఉన్నాయని మరియు రావాల్సి ఉందని, వచ్చినటువంటి కార్డులను 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరుగుతుందని, ఒకవేళ గ్రామంలో లేనటువంటి వారికి సెప్టెంబర్ 15వ తేదీ అనంతరం రేషన్ షాపు డీలర్ వద్ద పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు, విఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుత్తలూరు : దుత్తలూరు మండల కేంద్రమైన పలు సచివాలయాలలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పౌరశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సారథ్యంలో దుత్తలూరు తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ ప్రతి సచివాలయంలో ఒక రెవిన్యూ అధికారి, సచివాలయం అధికారి రేషన్ డీలర్ సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణి జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25 నుండి 30తేది వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

'గురువుల కుటుంబం'

-మెరిట్ జాబితాలో 5, 17 ర్యాంకులు సాధించిన సోదరులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్





తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు. చిన్నతనం నుంచి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఆయనలాగే ఉపాధ్యాయుడిగా మారి అందరికీ విద్యాబోధన అందించాలని కుమారులిద్దరు భావించారు. దానికోసం ఎంతో శ్రమించి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాలనే తపనతో వారి విద్యాభ్యాసం కొనసాగించారు. దానికి తోడు ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తండ్రి, గృహిణి అయిన తల్లి ఇరువురి ప్రోత్సాహంతో వారు తొలి ప్రయత్నంలో డిఎస్సి -2025 ఫలితాల్లో జిల్లాస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఉలవదిబ్బలో నివాసముంటున్న షేక్ జిలానీ స్థానిక ఆత్మకూరు ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. నిరక్షరాస్యులైన ఆయన తల్లిదండ్రులు చదువు విలువ ఆయనకు చెప్పి పెంచడంతో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 21 సంవత్సరాలకే ఆయన తొలి ప్రయత్నంలో సఫలీకృతులయ్యారు. ఆయనకు ఇద్దరు కుమారులకు కూడా చిన్నతనం నుంచే విద్యతోనే అన్ని సాధించవచ్చు. నిష్ఠతో కార్యసాధన వైపు అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుందంటూ వారి కుమారులను ప్రోత్సహించారు. దాంతో వారి ఇరువురు కుమారులు షేక్ అజహరుల్లా (జిల్లా 5వ ర్యాంకు), షేక్ అతహరుల్లా (జిల్లా 17వ ర్యాంకు) సాధించి ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందబోతున్నారు.

ఒకే కుటుంబంలో తండ్రి, ఇరువురు తనయులు ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో అనేక మంది వారికి అభినందనలు తెలుపుతున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, తల్లి ప్రోత్సాహంతో తాము ఇలా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలిగామని అంటూ పేర్కొన్నారు.


కంపచెట్లు తొలగిస్తున్న దృశ్యం

కంపచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఏపుగా పెరిగిన ముళ్ళచెట్లను తొలగించిన సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం, డిప్యూటీ ఎంపిడిఒ కరిముల్లాకు స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి రోడ్డు మార్గంలోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ ముళ్ల చెట్లు ఏపుగా పెరిగాయని సమాచారంతో ట్యాంక్ చుట్టూ ఉన్న చెట్లను తొలగించి శుభ్రపరిచామని తెలిపారు. ఎప్పటికప్పుడు పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. కాలనీవాసులు ఇంటి తోపాటు ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ అందజేసిన డబ్బులో వేసి ఉంచి వచ్చిన పంచాయతీ కార్మికులకు అందజేయాలన్నారు. కాలనీ అభివృద్ధి పారిశుధ్యంపై కాలనీవాసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం వేపుగా పెరిగిన చెట్లను వెంటనే తొలగించడంపై కాలనీవాసులు ఆయనకు అభినందనలు తెలిపారు.

మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు మృతి టిడిపికి తీరని లోటు

ప్రజాశక్తి - ఉదయగిరి



టిడిపి మాజీ సర్పంచ్ కప్ప శ్రీనివాసరాజు మరణం పార్టీకి గ్రామానికి తీరనిలోటని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పి మాజీ చైర్మన్ పి.చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బిసి నాయకుడు గంగులవారి చెరువుపల్లి మాజీ సర్పంచ్ కప్ప శ్రీనివాసరాజు ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయన్నారు. శ్రీనివాసరాజు గంగులవారిపల్లి పంచాయతీ సర్పంచ్గా టిడిపి నాయకుడిగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని తన కుటుంబంకు పార్టీ అండగా ఉంటుందని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.


మృతదేహం వెలికితీస్తున్న దృశ్యం

వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-సంగం

సంగం పెన్నానది వద్ద కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో దూకి పెదవీడు జయరామయ్య అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పాదచారుల వంతెనపై బ్యాగు, చెప్పులు వదిలి అందరూ చూస్తుండగానే కాలువలో దూకినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు వెంటనే పోలీస్లకు సమాచారం అందించారు. ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మతదేహాన్ని వెలికితీశారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడిది పొదలకూరు మండలం ముదిగేడు గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

డిఎస్సిలో పిఇటి ఫస్ట్ ర్యాంక్

ప్రజాశక్తి-మర్రిపాడు

2025 మెగా డిఎస్సిలో మర్రిపాడు 108 వాహనంలో టెక్నీషియన్గా విధులు నిర్వహిస్తున్న షేక్సిగ్గతుల్లా పిఇటి జోనల్ -3 జనరల్ విభాగంలో 179వ ర్యాంకు, సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆయన ఉదయగిరికి చెందిన వ్యక్తి. పీఈటీ మాస్టారుగా అర్హత సాధించడంపై తమకెంతో ఆనందంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. దాంతో 108వాహన సిబ్బంది కె.సురేంద్ర, మస్తాన్, ఎం.అశోక్, ఎస్.కెజహీరుల్లా ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
Prajasakti Telugu Daily
ప్రత్యేక అనుబంధం - 16 పేజీలు
Advt Feature





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 25 ఆగస్టు 2025

45 ఏళ్ల ప్రజాశక్తి ప్రస్థానం



ప్రజాశక్తి జిల్లా ప్రతినిధి

దోపిడి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటుంది. ప్రస్తుతం మన చేతుల్లో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 45 ఏళ్ల కిందట పురుడు పోసుకుంది. ప్రజాశక్తి పత్రిక జాతీయోద్యమం కాలం నుంచే వెలువడుతోంది. జాతీయ ఉద్యమ కాలంలోనే 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో మొదటిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలయింది. జాతీయ ఉద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటిష్ హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్రం వచ్చాక 1948 లోను నిషేధానికి గురైంది. తెలంగాణ విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర పై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురి చేశారు .1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పునః ప్రారంభమైంది. ఆ తరువాత 1981ఆగస్టు 1 నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా శ్రామిక వర్గానికి పీడిత తాడితులకు అభివద్ధి కాముకులకు అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతోంది. భూ పోరాటమైన వ్యవసాయ కార్మికుల కూలీ పోరాటాలైన అన్నదాతల ఆకలి పోరాటాల కైనా ఉద్యోగ ఉపాధ్యాయులు హక్కుల కోసమైనా ప్రజాశక్తి నేనున్నానంటూ వారికి అండగా నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికలు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసిన వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి ముందు వరసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దీనితనాభివద్ధి చెందుతుంది 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రవ్యాప్తంగా 10 ఎడిషన్ లతో మిగతా పత్రికలకు దీటుగా పోటీలో నిలబడింది. నెల్లూరు జిల్లాలో సమస్యలు ప్రజా సమస్యలు వెలుగు తీయడం ప్రజా పోరాటాలను రూపొందించడంలో ప్రజాశక్తి తనదైన పాత్ర పోషించింది . భూమికోసం భుక్తి కోసం అభ్యున్నతి కోసం తెలుగు ప్రజలు కదలిన ప్రతిసారి ప్రజాశక్తి వారి గలమైంది పోరాట పతాక అయింది. వారికి కష్టమొస్తే అండగా నిలిచింది వారిని కదిలించింది పాలకుల వికత పోకడలో పోతే నిలువెత్తు ప్రశ్నా అయింది. కుల వివక్షతను నిలదీసింది. మహిళల హక్కుల కోసం నినదించింది. కార్పొరేట్ల ఖజానాల్లో నింపడమే లక్ష్యంగా అమలవుతున్న నయా ఉదారవాదా ఆర్థిక విధానాల గుట్టు విప్పుతూ మతోన్మాదుల, కార్పొరేట్, మధ్య నేలకొన్న రహస్య బంధాన్ని బట్టబయలు చేయడంలో ప్రజాశక్తి ఎప్పుడు ముందుంది. మతోన్మాదంపై రాజీలేని పోరాటం ప్రజాశక్తిది. విశాఖ ఉక్కు కోసం, విభజన హామీల కోసం, ప్రత్యేక హెూదా సాధన కోసం, వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి కోసం, నిర్వహించేది నిలదీసేది అక్షర బాణాలు సంధించేది ప్రజాశక్తి మాత్రమే.

కరేడు నుండి శ్రీకాకుళం రాయలసీమ వరకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజల ఏకైక గళం ప్రజాశక్తి. అందుకే ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదం తో ముందుకు సాగుతుంది. తెలుగు దినపత్రికల్లో ప్రజాశక్తిది విశిష్ట స్థానం . ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీక గా ఈ పత్రిక నిలిచింది. నిరంతరం అక్షర తూటాలతో అవినీతి అక్రమాలను ప్రజాశక్తి చీల్చి చెండాడు తుంది. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజమెత్తుతుంది నిస్సహాయుల తరఫున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పునకు విశేష కషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రిక గాను కార్మిక, కష్టజీవుల పత్రిక గాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగున జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండ దండ . అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతుంది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివద్ధి చెందుతుంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 45 వార్షికోత్సవం నిర్వహించుకుంటుంది.

సర్పంచ్ పదవికి న్యాయం చేస్తా..

నాయుడు సురేష్, కుడితిపాలెం సర్పంచ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

తాను సర్పంచిగా ఉన్న గత నాలుగు సంవత్సరాల కాలంలో కుడితిపాలెం గ్రామంలోని పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసినందుకు తాను ఎంతో సంతోషపడుతున్నానని కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్ అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి మత్స్యకారా కార్డుల కోసం తమ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లగా నిరీక్షిస్తున్నకల తాను సర్పంచిగా ఉన్నకాలంలో గ్రామ ప్రజలకల నెరవేరిందని నాయుడు సురేష్ సంతోషం వెల్లబుచ్చారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ గ్రామ ప్రజలు మత్స్యకారులుగా గుర్తించాలని ప్రభుత్వాల చుట్టు తిరగనిరోజు లేదని వైసిపి అధికారంలోకి రాగానే మాజీ కొవూరు శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చొరవతో వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కొండూరు అనిల్ బాబు సహాయంతో తమను మత్స్యకారులుగా గుర్తించిబోట్లకు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. వారికి ఎల్లవేళలా తాను తమ గ్రామ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు.వాటికి గాను ఒక సంవత్సరంకు 17 లక్షల నుంచి 18లక్షలు పొందగా ఇప్పటివరకు కోటి రూపాయలు మేర తమ గ్రామస్తులు లబ్ది పొందామన్నారు. అదేవిధంగా సదరుబోట్లకి ఆయిల్ కార్డులు కూడా మంజూరు చేశారన్నారు.ఎన్నో సంవత్సరాల నుంచి కానీ పని తాను సర్పంచ్ అయిన నెలలోనే తమ నాయకులు మావులూరు శ్రీనివాసుల రెడ్డి ద్వారా తమకలను సహకారం చేసుకున్నారన్నారు. 180 మంది మత్స్యకారులతో మత్స్యకార సొసైటీ చేయించినఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 180 మందికి సంవత్సరానికి పదివేల చొప్పున మూడు సంవత్సరాల పాటు జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తమ గ్రామంలో ముసలారెడ్డిపాలెం, ఎస్టీ కాలనీ, కాకర్ల రిబ్బ ఎస్సీ కాలనీ, చిన్న సంఘం వంటి ప్రాంతాలలో రోడ్డు పనులు తాను సర్పంచిగా ఉన్న సమయంలో పూర్తి చేయడం సంతోషకరమన్నారు.



నాయుడు సురేష్
సర్పంచి, కుడితిపలెం

అలాగే 50 లక్షల రూపాయలతో ఎస్టి కాలనీలో 100% రోడ్లు పూర్తి చేసామన్నారు. ముసలారెడ్డి పాలెంలో పల్లెపాలెం రోడ్డు పనులను 50 లక్షల రూపాయలతో, పల్లెపాలెం సైడ్ కాలువలు 38 లక్షలతో, ముస్లిం ఏరియా రోడ్లు 20 లక్షలతో, శివాలయం వీధి రోడ్లు ఏడు లక్షలతో, హరిజనవాడలో 15 లక్షల సిసి రోడ్లు,10 లక్షలతో గ్రావెల్ రోడ్లు, 7 లక్షలతో సైడు కాలువ పనులను పూర్తి చేసామన్నారు. అదేవిధంగా కుడితిపాలెం మెయిన్ సెంటర్ నందు 3.5 లక్షలతో కాలువ నిర్మాణం, ఒక కోటి రూపాయలతో ఫ్లడ్ బ్యాంకు తూములు నిర్మించడం జరిగిందన్నారు. 7 లక్షల రూపాయలతో ముస్లిం ఏరియాలో 50 సంవత్సరాలు నాటి దరువును పూడ్చి గ్రామానికి అందించడం జరిగిందన్నారు. 38 లక్షల రూపాయలతో లక్ష లీటర్ల సంపును నిర్మించడం జరిగింది అన్నారు. తాను సర్పంచ్ కాకముందు 100 కులాయిల కనెక్షన్లు ఉన్న గ్రామం తాను సర్పంచ్ అయిన తర్వాత 800 కనెక్షన్లు ఇచ్చి నీళ్ళు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహాయంతో హెల్త్ సెంటర్ ను నిర్మించుకోవడం జరిగిందన్నారు. తమ గ్రామానికి నీటి ఎద్దడి ఉండడంతో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి సహాయంతో ఐదు లక్షలతో ఎంపీనిధులతో వాటర్ ప్లాంట్ నిర్మించామన్నారు. నాలుగు సంవత్సరాల తన పదవీకాలంలో తనకు అండదండలుగా నిలిచిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డికి, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి తమ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు




పర్యాటకుల చూపు 'పేట' వైపు..

ప్రజాశక్తి ఇందుకూరుపేట

నెల్లూరు అనగానే ముఖ్యంగా గుర్తొచ్చేది ఇందుకూరుపేటలో ఉన్న మైపాడు బీచ్. అయితే ఇటీవల కాలంలో ఇందుకూరుపేటలోని పర్యాటక ప్రాంతాలకు పర్యాటకుల సందర్శనతో సందడి ఎక్కువైంది. ఇందుకూరుపేట అంటే ముఖ్యంగా అందమైన మైపాడు బీచ్, పచ్చటి టెంకాయ చెట్ల తోటలు, శ్రీ చాముండేశ్వరి అమ్మవారి టెంపుల్, మైపాడు బీచ్ లోని శివాలయం, కొత్తూరు సాయిబాబా, ఆంజనేయ స్వామి వార్ల దేవాలయాలు. ముఖ్యంగా దేశంలోనే రెండవ సబర్మతి ఆశ్రమంగా పిలవబడే పల్లిపాడు గాంధీ ఆశ్రమం పర్యటకులకు గుర్తొస్తాయి. గతంలో కంటే ఇందుకూరుపేటకు సందర్శికుల సంఖ్య బాగా పెరిగింది. జిల్లాలోనే కాదు రాష్ట్ర నలుమూలల నుంచి కూడా మండలంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు పర్యాటకులు వస్తుంటారు. మండలంలోని పలు పర్యాటక ప్రాంతాల వివరాలను తెలుసుకుందాం రండి.

"మైపాడు బీచ్"

జిల్లాలో అత్యంత సుందరమైన సముద్ర తీర ప్రాంతాలలో ఒకటి మైపాడు బీచ్ ఇక్కడికి పక్క రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చి సేదతీరుతారు. ఈ బీచ్ లో పర్యాటకులు సేదతీరేందుకు ఏపీ టూరిజం వారి అధునాతన రూములు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా ఆహార ప్రియులకు మంచి సీ ఫుడ్స్ ఈ బీచ్ తీరంలో విక్రయిస్తారు. శని, ఆదివారాలతో పాటు పండుగ రోజుల్లో పర్యాటకులు అధికంగా ఈ బీచ్ కు వస్తూ ఉంటారు. ముఖ్యంగా నెల్లూరు దర్గా లో నిర్వహించే రొట్టెల పండుగకు మరియు మహాశివరాత్రి రోజున మైపాడు సముద్రతీరం యాత్రికులతో కిక్కిరిసిపోతుంది.



కనువిందుచేస్తున్న మైపాడ్ బీచ్

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం

మైపాడు సముద్ర తీరాన వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం పర్యాటకులు అత్యధికంగా వీక్షించే ప్రదేశాలలో ఒకటి సముద్ర తీరానికి ఆనుకుని ఉండడంతో పర్యాటకులు తప్పనిసరిగా ఈ శివాలయ సందర్శనకు ఇష్టపడతారు. భారతదేశంలోని ప్రసిద్ధి చెందిన శివాలయాలలోని లింగ రూపాలను ఇక్కడ ప్రత్యేకంగా చూడవచ్చు. ఇక్కడ ఉన్న అతి పెద్ద శివలింగం భక్తులకు ప్రత్యేక ఆకర్షణ కలిగిస్తుంది. భక్తులు స్వయంగా ఈ శివలింగాన్ని తాకి అభిషేకాలు నిర్వహించుకోవచ్చు.

శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవాలయం

పురాణాల ప్రకారం 1100 సంవత్సరాల క్రితం శాక్తేయులు చాముండేశ్వరి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది. నెల్లూరు పట్టణానికి 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం జిల్లాలోని పెరుగంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటి జిల్లా నలుమూలల నుంచి భక్తులు అమ్మవారిని దర్శిం చేందుకు వస్తుంటారు. అమ్మవారికి దసరా మహోత్సవాలకు మరియు సంవత్సరానికి ఒకసారి జరిగే తిరుణాళ్లకు వేలాదిమంది భక్తులు వస్తుంటారు. అమ్మవారికి శాఖంబరి అలంకారం, గాజుల అలంకరణ, పోలంగి సేవ వంటి విశేష అలంకరణలతో భక్తులు పూజిస్తారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగ శ్రీ చాముండేశ్వరి అమ్మవారు పేరుగాంచింది.





కేరళను తలపించే విధంగా ఉన్న ఇందుకూరుపేట వెల్లే ప్రధాన రోడ్డు

గాంధీ ఆశ్రమం

భారతదేశంలో రెండవ సబర్మతి ఆశ్రమంగా పెరుగంచిన మరియు దక్షిణ భారతదేశంలో స్వయాన గాంధీ మహాత్ముని చేత స్థాపించబడిన ఆశ్రమమే ఈ పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమం.1921 ఏప్రిల్ 7న మహాత్మా గాంధీ స్వయంగా తన స్వహస్తాలతో ప్రారంభించారు. ఈ ఆశ్రమం స్వాతంత్ర్యోద్యమ కాలంలో అహింసా ప్రతిఘటనకు, ఉప్పు సత్యాగ్రహానికి కేంద్రంగా నిలిచింది. మహాత్మా గాంధీ, తన భార్య కస్తూర్బాతో పాటు పదేపదే వచ్చిన చరిత్ర ఉంది. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమానికి దక్షిణ భారతదేశం నుంచి నాంది పలికిన చరిత్ర ఈ ఆశ్రమానిది.

సాయిబాబా , ఆంజనేయ స్వామి వారి దేవాలయాలు

ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరు లో వెలసి ఉన్న సాయిబాబా దేవాలయం మరియు యోగాంజనేయ స్వామి వార్ల దేవాలయాలు భక్తులకు ప్రత్యేక ఆకర్షణ కనిపిస్తాయి. నెల్లూరు నగరానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ ఆలయాలు ఒక దేవాలయానికి మరొక దేవాలయం ఎదురు ఎదురుగా ఉండి ప్రత్యేకతను చాటుతాయి. ప్రతి గురువారం రోజున సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గురుపౌర్ణమి రోజున ప్రత్యేక కార్యక్రమాలు చేపడతారు. అలాగే ఆంజనేయ స్వామి ఆలయం చాలా ప్రత్యేకమైనది. ఇది యోగా రూపంలో హనుమంతుని విగ్రహంతో ఉంటుంది.విశేషంగా రెండు దేవాలయాలు సమాంతరంగా ఉండటం విశేషం. ప్రజలకు ఈ ఆలయాల వాతావరణం ప్రశాంతతనిస్తోంది

కేరళను తలపించే అందాలు

ఇందుకూరుపేట అనగానే ముందుగా మనకు గుర్తొచ్చేది కేరళ అలాగే మరో కోనసీమగా పిలవబడే ఇందుకూరుపేటలో కొబ్బరి చెట్లు అధికంగా ఉండి పర్యటకులను కనువిందు చేస్తాయి. నెల్లూరు నుండి మైపాడుకు వచ్చే రోడ్డుకి ఇరువైపులా ఆకాశాన్ని తాకుతున్న కొబ్బరి చెట్లు చూపరులను ఎంతో కనువిందు చేస్తాయి. పట్టణాల నుంచి ప్రశాంతతకు పర్యటకులు ఈ ప్రాంతానికి రావడానికి ప్రధాన కారణం1 మైపాడు బీచ్ 2 ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం మైపాడు 3 శ్రీ చాముండేశ్వరి అమ్మవారి టెంపుల్ 4.పల్లెపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం 5.సాయిబాబా టెంపుల్ 6.యోగాంజనేయ స్వామి వారి దేవాలయం 7.మైపాడు రోడ్డు అందాలు.



ప్రసిద్ధ పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమం



ద్వాదశజ్యోతిర్లింగ క్షేత్రం..

అందరికి అందుబాటులో 'నారాయణ' వైద్యసేవలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని నారాయణ వైద్య సంస్థలు జిల్లా ప్రజలకే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోని ప్రజలకు సైతం వైద్య ఆరోగ్య అవసరాలను తీర్చుతూ, జనరల్ సూపర్ స్పెషాలిటీ సేవలను అత్యుత్తమంగా అందించే సంస్థగా పేరుపొందింది. ఈ సంస్థ ముఖోద్దేశం ఏమిటంటే పట్టణ ప్రాంతాలకే కాకుండా మారుమూల పల్లె ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజానికానికి అందుబాటులోకి వెళ్లి ఆధునిక వైద్య సేవలు అందించడమే. 1999లో నారాయణ విద్యా సంస్థలు, వైద్య విద్యాసంస్థలు స్థాపించబడ్డాయి. ప్రాథమిక, విద్య నుంచి ప్రొఫెషనల్ కోర్సులో విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన చేయడంతోపాటు సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఏర్పాటు చేసి రోగులకు చికిత్సలు అందజేస్తుంది. అభివృద్ధి చెందుతున్న వైద్య విద్యాసంస్థలు దీటుగా రకరకాలైన వృత్తి వైద్య విద్యా కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. నారాయణ వైద్య విద్యా సంస్థలు మెడికల్ , డెంటల్ , ఫిజియోథెరపి, ఫార్మసి, నర్సింగ్ కాలేజీలలో పారామెడికల్ కోర్సులలో అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తుంది. నారాయణ వైద్య విద్యాసంస్థలు 134 ఎకరాల విస్తీర్ణాన్ని కలిగి, విజయవాడ, చెన్నయ్ హైవే రోడ్డుకు సమీపంలో విమాన, రైలు బస్సు మార్గాలకు చాలా అనుకూలంగా ఉంది.

ఆరోగ్యానికి రహదారి నారాయణ వైద్యశాల

కొన్ని ఆరోగ్య సమస్యలు ఇలా వచ్చి అలా వెళుతుంటాయి... కొన్ని సుదీర్ఘకాలం వేదిస్తే - మరికొన్ని సమస్యలు జీవితాలను ఉక్కిరి బిక్కిరి చేస్తాయి. రోగమేదైనా రోగుల జీవితాలకు పెద్ద వెలుగు అవుతూ.. వారి "ఆరోగ్య రక్షణకు భరోసా"గా నిలుస్తున్న నారాయణ హాస్పిటల్... తొలి అడుగు సాధారణ సేవలతోనే ప్రారంభమైనా కాలక్రమంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారుతూ జబ్బు ఏదైనా దాన్ని నయం చేసి, పేషంటును తిరిగి మామూలు స్థితికి తీసుకువస్తుంది.

సదుపాయాలు

నారాయణ మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న నారాయణ హాస్పిటల్ 1560 పడకలు కలిగి,28 జనరల్, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఒకేచోట కలిగి అత్యాధునిక పరికరాల వసతులతో కూడి ప్రాథమిక, మాధ్యమిక, అత్యున్నతమైనటువంటి వైద్య సేవలను అందిస్తూ 29 అత్యంత అధునాతన ఆపరేషన్ థియేటర్లను కలిగి 165 పడకల అత్యంత ప్రభావవంతమైన అత్యవసర చికిత్సా విభాగం 24-7 సేవలతో, నైపుణ్యం, అంతకు మించి అనుభవం కలిగిన వైద్య బృందం, సేవాభావం కలిగిన నర్సింగ్ ఇతర పారామెడికల్ సిబ్బందిచే సేవలందిస్తుంది. సరైన చికిత్సకు ఖచ్చితమైన వ్యాధినిర్ధారణ ఎంతో ముఖ్యం. ఇందుకోసం అత్యాధునిక వసతులతో ఎన్ఎబిఎల్ గుర్తింపు పొందిన అల్ట్రామోడరన్ లేబొరేటరీ, 3టెస్లా ఎమ్మారై, 128 స్లైస్ సీటీస్కాన్, 16 స్లైస్ సీటీస్కాన్, బిఎండి, అల్ట్రాసౌండ్స్కాన్, టిఫా స్కాన్, 4డి స్కాన్, డాప్లర్ స్టడీ, అన్ని రరాల ఎక్స్రేలు వంటి రేడియో డయాగ్నస్టిక్ రిపోర్టింగ్ సిస్టమ్ సదుపాయాలు కలవు. అన్నిరకాల ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా క్యాషెస్ సదుపాయం, ప్రయివేట్ డీలక్స్ రూమ్లు, ఐ.సి. యు ఆన్ వీల్ అంబులెన్స్ వంటి సదుపాయాలు కలవు.

నారాయణ ఆస్పత్రి ప్రత్యేకతలు



ఇండియాలో 7సి-20 క్లారిటీ క్యాథలాబ్ కలిగిన ఏకైక హాస్పిటల్ నారాయణ.జీవన్ ట్రస్ట్ ద్వారా గుర్తింపు కలిగి అత్యధిక కిడ్నీమార్పిడీలు విజయవంతంగా చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న డాక్టరు ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రయివేటు హాస్పిటల్లో నారాయణే అగ్రగామిగా నిలిచింది. న్యూరోసైన్స్ స్ విభాగంలో 3టెస్లా ఎం.ఆర్.ఐ, వీడియో ఈఈజి, ప్రత్యేకమైన బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్, ఎండోస్కోపిక్ న్యూరోసర్జరీలు, న్యూరోనావిగేషన్ ద్వారా మెదడు సంబంధిత శస్త్రచికిత్సలు సమర్ధవంతంగా చేయగలిగిన సదుపాయం కలిగిన వైద్యశాల. మెడికల్ సర్జికల్ గ్యాస్ట్రో విభాగంలో అత్యాధునిక 0.5 మీ. మీ ఎండోస్కోపి సదుపాయం, ల్యాప్రో స్కోపి ద్వారా పాంక్రియాస్, లివర్, తదితర శస్త్రచికిత్సలు నైపుణ్యంగా చేయగలిగిన బృందం.7. జాయింట్ రీప్లేస్మెంట్లు నైపుణ్యంతో చేయగలిగిన బృందం 24 గంటలు అందుబాటులో ఉంటారు. ప్రతిష్టాత్మక ఎన్ఏపిసి-ఏ గ్రేడు,బ్లడ్ బ్యాంక్కు ఎన్ఎబిబి, సెంట్రల్ లేబొరేటరీకి ఎన్ఎబిఎల్ గుర్తింపు కలిగింది. నారాయణ హాస్పిటల్లో ఉన్న స్పెషాలిటీ ,సూపర్ స్పెషాలిటీ విభాగాలు, జనరల్ జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, పిడియాట్రిక్స్, అబక్స్ , గైనకాలజీ, రెస్పిరేటరీ మెడిసిన్, డెర్మటాలజీ, సైకియాట్రి, ఈ ఆప్తమాలజి, యాక్సిడెంట్ ఎమర్జెన్సీ, ఫిజియోథెరపీ, డెంటల్, కార్డియాలజి కార్డియోథొరాసిక్ సర్జరీ, నె యూరాలజి ,ఆండ్రాలజి, నియోనెటాలజి, న్యూరాలజి, న్యూరోసర్జరీ, గ్యాస్ట్రోఎంటరాలజి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి, ప్లాస్టిక్ కాస్మొటిక్ సర్జరీ, ఎండోక్రైనాలజి, పిడియాట్రిక్ సర్జరీ, ఆంకాలజి వంటి విభాలను కలిగి వైద్య ఆరోగ్య సేవలు సకాలంలో అందించడం ఒక సామాజిక భాద్యతగా భావించి రోగులకు సేవలం దిస్తుంది.

నారాయణ ఆరోగ్యమస్తు పథకం

జిల్లాలోనే కాకుండా పరిసర జిల్లాలైన ప్రకాశం, కడప, కర్నూలు,చిత్తూరు జిల్లాల నుంచి అనేక మంది వివిధ వర్గాల ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు కలిగి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా సాధారణ వ్యాధులకు మాత్రమే కాకుండా కొన్ని ప్రత్యేకమైనటువంటి వ్యాధులకు కూడా ఆధునిక చికిత్సను 2014 జనవరి 6వ తేది నుంచి అమలుపరిచారు. .

నారాయణ మాతృసేవా పథకం

ఈ నారాయణ మాతృసేవా పథకం, నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టరు పొంగూరు నారాయణ మానస పుత్రిక. ఈ పథకం పేద, మధ్యతరగతి, వివిధ వర్గాల గర్భిణులకు ఒక సంజీవని లాంటిది. ఈ పథకాన్ని డాఎఎ పొంగూరు నారాయణ తల్లిగారైన పొంగూరు సుబ్బమ్మ 2016 వ సంవత్సరం డిసెంబర్లో ప్రారంభించారు. .ప్రతిస్త్రీకి కాన్పు తరువాత బిడ్డ పోషణ నిమిత్తం తల్లికి రూవ3000/- నగదు అందించడం జరుగుతుంది.

నారా యణ శిశు సంరక్షణ పథకం

చిగురిస్తున్న చిన్నారుల ఆరోగ్యం కోసం నారాయణ శిశు సంరక్షణ పథకం ప్రారంభించబడింది. పురిటి బిడ్డ నుండి 11 సంవల వరకు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ ఇచ్చి... వారిని ఆరోగ్య పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. తల్లిదండ్రుల మన్ననలను అందుకుంది.

డాక్టరు ఎన్టీఆర్ వైద్య సేవా పథకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ఈ పథకం ద్వారా నారాయణ వైద్యశాల యొక్క వైద్య సేవలు ఈ సంస్థకి తలమానికంగా నిలిచాయని చాలా గర్వంగా చెప్పవచ్చు. ఈ పథకం అమలులో ఇతర ప్రైవేటు ఆసుపత్రులు అందుకోలేని ముందంజలో నడుస్తున్నందుకు మనం చాలా గర్వపడాలి. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ 458 వైద్య శిబిరాలు నిర్వహించాం.

జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డీబీసిఎస్)

ఈ డీబీసీఎస్ ముఖ్యంగా అంధత్వ నివారణ జాతీయ పథకం ద్వారా జిల్లాలోని కంటిశుక్లాల వ్యాధి బారినపడిన ప్రజలకు నారాయణ హాస్పిటల్ ద్వారా ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేస్తుంది. 2025 జూలై నాటికి 28,621 మందికి కంటి శస్త్రచికిత్సలు చేశారు. పి.ఎం.పి వైద్యులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, మెడికల్ షాపులకు, వైద్య పరంగా అనుబంధం ఉన్న అన్ని వర్గాల వారికి సమాచారం అందించడం జరుగుతుంది.

షీ సేఫ్ బ్రెస్ట్ అండ్ పైల్స్ క్లినిక్

నెల్లూరులో మహిళల ఆరోగ్యానికి కొత్త ఆశాకరణం

డాక్టర్ శైలజ ఏకాంబరం



ప్రజాశక్తి -నెల్లూరు సంక్షేమం

మహిళల ఆరోగ్యానికి కొత్త ఆశ కిరణంగా షీ సేఫ్ బ్రెస్ట్ అండ్ పైల్స్ క్లినిక్ లో బ్రెస్ట్ సమస్యలు, పైల్స్ ,ఫిషరు, ఫిస్టులా చికిత్సలో ఆధునిక లేజర్ చికిత్సలతో వైద్యం అందుబాటులో తెచ్చినట్టు డాక్టర్ శైలజ ఏకాంబరం ప్రజాశక్తికి తెలిపారు. మన సమాజంలో మహిళలు తమ ఆరోగ్యాన్ని చివరి ప్రాధాన్యంగా భావించే పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతూనే ఉందన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ ఒత్తిడిలు, పిల్లల పెంపకం ,ఇంటి పనులు ఇవన్నీ చేస్తూ సొంత ఆరోగ్యం పై దృష్టి పెట్టడం మానేసే మహిళల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ముఖ్యంగా బ్రెస్ట్ సంబంధిత సమస్యలు లేదా పైల్స్, ఫిషర్, ఫిస్టులా వంటి సమస్యలు వస్తే సంకోచం, సిగ్గు, సమాజ, భయం వంటి కారణాలతో చాలామంది డాక్టర్ దగ్గరకు వెళ్లడానికి ఆలస్యం చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేకంగా మహిళల కోసం గోప్యత, గౌరవం, శుభ్రమైన వాతావరణం కలిగిన వైద్య కేంద్రం ఉండటం ఎంతో అవసరం అని గుర్తించి నెల్లూరులో విఆర్సి సెంటర్ ,క్లాక్ టవర్ దగ్గర షి సేఫ్ బ్రెస్ట్ %డ% పైల్స్ క్లినిక్ ను ప్రారంభించామన్నారు. వైద్య వత్తిలో ఎంబిబిఎస్, ఎంఎస్, జనరల్ సర్జరీ పూర్తి చేసి సర్జరీ రంగంలో 15 ఏళ్లకు పైగా తనకు అనుభవం ఉందన్నారు. మహిళల ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నామన్నారు.

లేజర్ ప్రాక్టాలజీ లో నైపుణ్యం కలిగి పైల్స్, ఫిస్టులా, ఫిషర్ వంటి వ్యాధుల కోసం తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరలో కోలుకునే ఆధునిక సర్జరీలు చేస్తున్నామన్నారు. ప్రతి మహిళ తన ఆరోగ్యం పై నమ్మకంతో ముందుకు రావాలన్నారు. సంకోచం ,భయం వదిలి సరైన సమయంలో వైద్య సహాయం పొందితే పెద్ద సమస్యలను నివారించవచ్చని డాక్టర్ సూచించారు. బ్రెస్ట్ సమస్యల సమగ్ర పరీక్షలు, బ్రెస్ట్ గడ్డలు, నొప్పులు, ఇన్ఫెక్షన్స్ ,బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్, లేజర్ సర్జరీలు ,కేవలం 15నుండి 30 నిమిషాల ప్రక్రియ, తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం ,ఒకటి రెండు రోజుల్లో సాధారణ జీవనానికి తిరిగి వెళ్లే అవకాశం, డే కేర్ సౌకర్యం ,ఉదయం ఆపరేషన్ చేసి సాయంత్రం ఇంటికి వెళ్లే విధంగా చికిత్స ,మహిళల గోప్యత కు ప్రాధాన్యత ,ప్రత్యేక కౌన్సిలింగ్ గదులు, ఫిమేల్ స్టాప్ సపోర్ట్ ,శుభ్రమైన వాతావరణం, అందుబాటు ధరలు, నాణ్యమైన చికిత్స ను అందరికీ చేరువ చేసే ధరల్లో అందించడం మా ప్రత్యేకతలు అన్నారు. సాంప్రదాయ శస్త్ర చికిత్సతో పోలిస్తే లేజర్ చికిత్సలో పలు ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. గాయాలు చిన్నవిగా ఉండడం ,ఇన్ఫెక్షన్ అవకాశం తగ్గడం ,ఎక్కువ విశ్రాంతి అవసరం లేకపోవడం, పని రోజువారి జీవనానికి త్వరగా తిరిగి వెళ్ళడం లేజర్ చికిత్స ప్రత్యేకత అన్నారు. ప్రస్తుతం భారతదేశంలోని పలు మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ సౌకర్యం సాంకేతికను నెల్లూరు లో అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. తాము కేవలం చికిత్సలకే పరిమితం కాకుండా ప్రజా చైతన్యం కోసం ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నా మన్నారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన సెమినార్లు, బ్రెస్ట్ క్యాన్సర్ ముందస్తు నివారణ పై కౌన్సిలింగ్, పైల్స్ నివారణకు సరైన ఆహార అలవాట్లు పై వర్క్ షాపులు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్ర మాల వల్ల మహిళలు ముందుగా డాక్టర్ను సంప్రదించాలి అనే అవగాహన పెరిగిం దన్నారు. మా హాస్పటల్లో అడుగుపెట్టిన ఒక ఆత్మీయత, భరోసా కలిగే వాతావరణం కనిపిస్తుంది అన్నారు. స్వచ్ఛమైన రిసెప్షన్ ఏరియా, విస్తారమైన వెయిటింగ్ లాంచ్, ఆధునిక పరికరాలతో కూడినటువంటి పరీక్ష గదులు, లేజర్ ఆపరేషన్ థియేటర్, ప్రతి రోగి సౌకర్యవంతంగా ,భయం లేకుండా చికిత్స పొందేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మహిళా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ, మహిళలు ఆరోగ్యంగా నమ్మకంగా జీవించేలా ప్రతి ఒక్కరికి గౌరవం, గోప్యత, నాణ్యమైన చికిత్స అందేలా చేయడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు .మహిళల ఆరోగ్య రంగంలో నెల్లూరులో మాత్రమే కాకుండా రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు మా సేవలను పొందుతున్నారని డాక్టర్ తెలిపారు..

సాంఘిక సంక్షేమ శాఖ విధివిధానాల ప్రక్రియ

ప్రజాశక్తి -నెల్లూరు సంక్షేమం

జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ శాఖ విధివిధానాల ప్రక్రియ అధికారిని శోభారాణి మాట్లాడుతూ జిల్లా మొత్తంలో 71 హాస్టల్స్ ఉన్నాయన్నారు. అందులో 6900 మంది విద్యార్థులకు గాను ఈ విద్యా సంవత్సరంకు 5342 మంది పిల్లలను చేర్పించామన్నారు. హాస్టల్ లోని పిల్లలపై ప్రత్యేకత శ్రద్ధ చూపటంకి గాను ట్యూటర్స్ ని 108 మందిని నియమించామన్నారు. హాస్టల్ లో పిల్లలకు వాతావరణం లోని మార్పుల దృష్ట్యా వేడి నీరందేలా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాత్రివేళలో పిల్లలను చదివించే ప్రక్రియలో రోజువారీగా ఒక్కొక్క అధ్యాపకులను నియమించమన్నారు. పిల్లలకి నిత్యావసర వస్తువులు ఇచ్చామన్నారు. పిటి అధ్యాపకులు పర్యవేక్షణలో ఆడుకొనుటకు ఆట వస్తువులను అందించామన్నారు. జిల్లావ్యాప్తంగా 71 హాస్టల్స్ గాను 85% భవనాలకు రిపేర్లు, పెయింటింగ్ లు పూర్తయ్యాయి అన్నారు. హాస్టల్స్ లో చదివే పిల్లలు 100% ఉత్తీర్ణత దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హాస్టల్స్ నందు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి శుభ్రత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు



చేస్తున్నామన్నారు. తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ ఆడపిల్లలకు ఉచిత భోజన, వసతి కల్పించి పది నెలల కాల వ్యవధితో నర్స్ ట్రైనింగ్ ఇప్పిస్తున్నామన్నారు. పూర్తి ప్రయాణా ఖర్చులు, వసతులు ఖర్చులతో ఉచితంగా జర్మనీ కేంద్రంగా ఉద్యోగాలు ఇప్పిస్తున్నామన్నారు. నెలకు 2.4 అధికారిని శోభారానికి అదరపు బాధ్యతలుగా జిల్లా షెడ్యూల్డ్ కులములు సేవా సహకార సంఘం బాధ్యతలు కూడా అప్పగించారన్నారు..









Name of the College	Course	Eligibility	Duration	INC Recognition No. & Date
Dileef college of Nursing	B.Sc. (Nursing)	Females only Intermediate BiPC Group (NEET/APEAPCET Entrance Exam)	4 Years	No.02/JUN/2005 INC, Date : 20.06.2005
Dileef College of Nursing	P.B B.Sc. (N)	Intermediate with GNM Pass	2 Years	No.02/SEP/2016 INC, Date : 01.09.2016
Dileef School of Nursing	GNM	Females Only Intermediate (or) any Equivalent Course 40% Marks	3 Years	No.18-573/2000 INC, 3rd July 2003

For Further Details, Please Contact:
E.PRABHUDAS
B.Sc. (Ag.) Secretary & Correspondent

DILEEF NURSING INSTITUTION
(Sponsored by : DILEEF Minorities Educational Academy)
Thalpagiri Colony, Nellore - 524 004, (A.P.), India.
Phone : +91 861 - 2366250, Mobile : +91 98490 17633
E-mail : dileefnursing@gmail.com

ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి ..


దొడ్ల మల్లికార్జున్



దొడ్ల మల్లికార్జున్, యువనేత

ప్రజాశక్తి ఇందుకూరుపేట

ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి తాను రావడం జరిగిందని ఇందుకురుపేట మండలంలోని కుడితిపాలెం గ్రామానికి చెందిన యువ నాయకులు దొడ్ల మల్లికార్జున్ అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. నేడు రాజకీయాలకు యువత దూరంగా ఉన్నారని యువత రాకతో రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతాయని అన్నారు. తాను సేవా మార్గం ద్వారానే ప్రజలకు మరింత దగ్గరవుతామని అన్నారు. యువతను చెడు మార్గం వైపు వెళ్లకుండా వారిని మంచి మార్గం వైపు నడిచే విధంగా తమ గ్రామంలోని యువతను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. తాను ఎమ్మెల్యే కోవూరు ప్రశాంతి రెడ్డి స్ఫూర్తితో మరియు ఆదర్శ భావాలతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. తాను నిరుపేద కుటుంబంలో జన్మించడం జరిగిందని, ఎన్నో కష్టనష్టాలకోర్చి నేడు పదిమందికి ఆదర్శంగా ఉండడం సంతోషకరమన్నారు. తాను పడ్డ కష్టాలు ఏ విద్యార్థి పడకూడదని ప్రోత్సాహక బహుమతులుగా విద్యార్థులకు ఎన్నో విధాలుగా సాయం చేయడం తనకు ఎంతో సంతప్తినిస్తుందని తెలిపారు. పేదరిక నిర్మలనే ద్యేయంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా అనేక మంచి కార్యక్రమాలను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మల్లికార్జున్ తెలిపారు. తన జీవితంలో సగం జీతం చారిటీకి ఖర్చు పెడుతున్న తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న తన సతీమణి శ్రీలేఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేసామని అందులో ముఖ్యంగా చదువుకు పెద్దపెట్ట వేస్తూ మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులకు విద్య సామాగ్రిని మరియు పరీక్ష కిట్లను అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా తమ గ్రామంలోనీ హరిజన గిరిజన కుటుంబాలలో ఎవరైనా చనిపోతే ట్రస్టు ద్వారా 5000 రూపాయలు తక్షణ సహాయం అందిస్తున్నామన్నారు. అలాగే నేరాలను అరికట్టేందుకు తమ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పదివేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో తమ గ్రామంలోనీ పెన్నానది ఒడ్డున విపిఆర్ పార్కును ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసేందుకు సన్నహాలు చేస్తున్నామన్నారు. ఒక మధ్యతరగతి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న తనకు సేవా కార్యక్రమాలు చేసేందుకు వెన్నుదన్నుగా నిలిచిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ మార్కులు సాధించిన వారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ద్వారా నగదు బహుమతి మరియు విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మల్లికార్జున్ సేవలు అభినందనీయం

తాను ఒక పేద కుటుంబంలో జన్మించిన కూడా అంచెలంచలుగా తన స్వశక్తితో ఎదిగి తన జీతంలో సగం ప్రజలకు ఖర్చు పెట్టడం అభినందనీయం. మల్లికార్జున్ లాంటి వాళ్లకు కూటమి ప్రభుత్వంలో మండల స్థాయి పదవులు ఇవ్వగలిగితే ప్రజలకు మరింత దగ్గరగా ఉండి ఇంకొంచెం ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుంది.

గంపల అనిల్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి

బ్రిడ్జి కల నెరవేరేనా ..!

సిగినం సుబ్రమణ్యం, వైసిపి నాయకులు- పల్లిపాలెం



ప్రజాశక్తి- ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం పల్లిపాలెం గ్రామ ప్రజలు ప్రమాదకర జీవనాన్ని సాగిస్తు న్నారు. అక్కడ బకింగ్ హామ్ కాలువపై ఉన్న బ్రిడ్జి కూలిపోవడంతో నీటిలో ఈదుతూ అవతలి గట్టుకు వెళ్లేందుకు మత్స్యకారుల్లో భయం నెలకొంది.గంగపట్నం పల్లిపాలెం వారణ్యా నగర్లో మొత్తం 350 మత్సకార కుటుంబాలు ఉన్నా యి. అక్కడ ఉన్న మత్స్యకారులు అందరూ సముద్రంలో వెళ్లి పూట గడుపుకోవాల్సిందే. అంతేకాదు గ్రామం లో మరణించిన వారిని కననం చేయాలన్నా సముద్రంకి వేటకు వెళ్లాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకోనీ బకింగ్ హామ్ కెనాల్ పై నీటిలో ప్రమాదకరంగా ప్రయాణం చేయాల్సి ఉంది పల్లెపాలెం గ్రామం వరణ్య నగర్ మత్స్యకారులు గ్రామంలోని బకింగ్ హామ్ కాలువ పై ఉన్న బ్రిడ్జి గతంలో వచ్చిన వరదల కారణంగా కూలి పోవడంతో వంతెనను దాటాలంటే మత్స్యకారులకు చాలా ప్రమాదకరంగా మారింది. బకింగ్ హమ్ కాలువ పై మత్స్యకారుల కోసం 2003లో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం 20 లక్షల రూపాయలతో ఫిషర్స్ నిధులతో బ్రిడ్జి నిర్మించింది. కొన్ని సంవత్సరాల క్రితం 2020 లో గ్రామానికి చెరువు తెగి పెద్ద ఎత్తున వరద వచ్చి బ్రిడ్జి కొట్టుకుపోయింది. దీంతో గ్రామంలో ఉన్న తమకు బ్రిడ్జిని మత్స్యకారులందరూ నిర్మించాలని అధికారులని నాయకులను వేడుకున్నారు. దాని గురించి పాలకులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడంతో గ్రామస్తులే దాతల సహాయంతో కేబుల్ బ్రిడ్జ్ను నిర్మించుకుని సముద్రంలో వేటను కొనసాగించారు. అది కూడా కొంతకాలం క్రితం తెగిపోవడంతో ప్రమాదకరమని తెలిసినా అవతలికి వెళ్లేందుకు కొయ్య బోట్లను వినియోగిస్తున్నారు. గ్రామస్తులు ఎవరైనా చనిపోతే కననం చేయాలన్న బ్రిడ్జిను దాటాల్సిందే.



చేసేదేమీ లేక నీటిలోనే శవాన్ని తీసుకెళ్తున్నారు. ప్రమాదం జరగకముందే కాలువపై బ్రిడ్జ్ ను నిర్మించాలంటూ గ్రామస్తులు వేడు కుం టున్నారు .గ్రామస్తులే దాతల సహాయంతో గతంలో కేబుల్ బ్రిడ్జి నిర్మించుకొని సముద్రంలో వేటను కొనసాగించేవాళ్లు. కానీ ప్రస్తుతం ఆ కేబుల్ బ్రిడ్జి కూడా అన్ని తెగిపోవడంతో కొయ్య బోట్లలో అవతలికి వెళ్లేందుకు గ్రామస్తులకు ప్రమాదకరంగా మారింది. అయినా తప్పని పరిస్థితులలో గ్రామస్తులు కాలువపై రాకపోకలు కొనసాగిస్తూనే ఉన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ ప్రభుత్వం మారడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయాయని అన్నారు.

యువనేతలతో కూటమికి కొత్త శోభ

ప్రజాశక్తి ఇందుకూరుపేట

రాజకీయాల్లో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయి. ఇలాంటి సమయంలో యువత రాజకీయరంగం వైపు రావడం ద్వారా నవ సమాజానికి నాంది పలకవచ్చు. నేడు మనదేశంలో అన్ని రంగాల్లో యువత తమ సత్తాను చాటుతున్నారు. కానీ ఒక రాజకీయ రంగం వైపు యువత రావడానికి సంకోచిస్తున్నారు. యువత రాజకీయాల్లోకి వస్తే రాష్ట్రంతో పాటు స్థానికంగా కూడా ఎన్నో విప్లవాత్మక మార్పులు గమనించవచ్చు. ప్రధాని నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా యువత రాజకీయాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. నేడు రాజకీయాలు కుళ్లు కుతంత్రాలతో నిండిపోయాయి.వారసత్వ రాజకీయాలే నేడు పరిపాలనను కొనసాగిస్తున్నాయి. ఇప్పటికైనా యువత మేల్కొని రాజకీయా ఓనమాలు దిద్ది సమాజంలో మార్పుకి నడుం బిగించాలి. ఈ కూటమి ప్రభుత్వంలో ఎంతోమంది యువనేతలు తమ సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మన్ననలు పొందుతున్నారు. ముఖ్యంగా ఇందుకూరుపేట మండలంలో కొందరు “యువ నాయకులు రాకతో కూటమి ప్రభుత్వంలో కొత్త శోభ” నెలకొంది. వారు ప్రజలతో మమేకమై నిస్వార్ధ రాజకీయాలతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఏకోళ్ళు పవన్ కుమార్ రెడ్డి

ఇందుకూరుపేట టిడిపి మండల అధ్యక్షులు



ప్రస్తుత ఇందుకూరుపేట మండలం టిడిపి మండల అధ్యక్షులుగా పవన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎటువంటి రాజకీయ అనుభవం లేకున్నా కూడా బాధ్యతలు చేపట్టిన అతికొద్ది కాలంలోనే నాయకులతో ప్రజలతో మేమేకమై పార్టీని ముందుకు తీసుకెళుతూ మంచి గుర్తింపు తెచ్చుక న్నారు.కొత్త మరియు పాత కూటమి నాయకులను కలుపుకుంటూ పార్టీని ప్రజలలోకి తీసుకెళుతు తన పందాను చాటుతున్నారు.

కనుపూరు మధుసూదన్ రెడ్డి

లేబురు ఎంపీటీసీ



గత 13 సంవత్సరాలు నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటూనే 2014-17 సంవత్సరాలలో ఏఎంసీ డైరెక్టర్ గా విధులు నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రంలోనే 492 ఓట్ల మెజార్టీతో గెలిచిన టిడిపి ఎంపీటీసీగా మొదటి స్థానంలో నిలిచారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్ చేపట్టిన యువగళానికి మద్దతుగా లేబూరు కుంకాలమ్మ దేవస్థానం నుండి కడప వరకు సైకిల్ యాత్ర చేసిన ఘనత మధుసూదన్ రెడ్డి సొంతం. విపిఆర్ గెలుపు మ్రొక్కు తీర్చుకునేందుకు నెల్లూరు నుంచి తిరుపతి వరకు పాదయాత్ర చేసి మండల వాసుల్లో హాట్ టాపిక్ గా నిలిచారు. ఒకప్పటి వైసిపి ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వహిస్తూ తమ గ్రామ అభివద్ధికి ఎంతగానో కషి చేశారు. మధుసూదన్ రెడ్డికి అన్ని సమయాల్లో తన సతీమణి సంగీత రెడ్డి వెన్నుదన్నుగా నిలిచారు.

గుడి హరికుమార్ రెడ్డి

జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు



కోవూరు నియోజకవర్గంలో ఒకవైపు జనసేన పార్టీ బాధ్యతలు చేపడుతూనే మరో వైపు జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులుగా పనిచేస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ దగ్గర మంచి పేరు గడించారు. ఎన్నో రక్తదాన శిబిరాలు , మరెన్నో సేవా కార్యక్రమాలు హరికుమార్ రెడ్డి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. హరి కుమార్ రెడ్డికి ప్రధాన బలం యువత ఒక ప్రోగ్రాం చేయాలంటే కనీసం 500 మంది యువత హరి కుమార్ రెడ్డి వెంట ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారు. ముఖ్యంగా యువతలో హరి కుమార్ రెడ్డికి మంచి ఫాలోయింగ్ ఉంది. అనేకమంది పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రాణదానం చేసిన ఘనత హరి కుమార్ రెడ్డికి సొంతం.

దాసరి విజయ్ కుమార్

సుహాసిని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు



ఒక ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూనే, తాను పుట్టిన గ్రామానికి ఏదో ఒకటి చేయాలి అన్న సంకల్పంతో తనను నమ్ముకున్న ఇందుకూరుపేట ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో విజయ్ కుమార్ బాగమవుతారు. తన సతీమణి పేరుమీద సుహాసిని చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు ఉండాలన్న సంకల్పంతో మండలంలో పదవ తరగతిలో మొదటి స్థానం వచ్చిన వారికి 25 వేల రూపాయలు, రెండవ బహుమతికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే యువతను చెడు మార్గం వైపు మరలకుండా క్రీడలలో కూడా రాణించాలని 2010 నుండి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిధిస్తున్నారు. ఇందుకూరుపేట లోనే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లోని యువత విజయ్ కుమార్ తో సన్నిహితంగా ఉంటారు. నిత్యం తనను నమ్ముకున్న ప్రజలను కాపాడుకుంటూ ముందుకు సాగడం విజయ్ కుమార్ ప్రత్యేకత.

తుది శ్వాస వరకు ఎర్రజెండా వెంటే..

మైపాటి కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి - ఇందుకూరుపేట

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



మైపాటి కోటేశ్వరరావు, సిపిఎం నేత

తాను సిపిఎం భావజాలానికి ఆకర్షితుడునై 22 సంవత్సరాల వయసులో ఎర్ర జెండా పట్టుకున్నానని తన చివరి శ్వాస వరకు ఎర్రజెండాతోని తన పయనమని ఇందుకూరుపేట సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ తాను చిన్న వయసు నుంచి ప్రజా పోరాటాలకు ఆకర్షితుడినై తాను ఒక సామాన్య సభ్యునిగా తన 22వ ఏటా సిపిఎం పార్టీలో చేరానని నేడు మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. తన 36 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో పోరాటాలు,ఎన్నో ఉద్యమాలు మరియు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడిన ఘటనలను ప్రజాశక్తితో పంచుకున్నారు. పోరాటాలతోనే ఆశయాలను సాధించవచ్చని ఆయన అన్నారు. తాను కామ్రేడ్ జక్కా వెంకయ్య , కామ్రేడ్ రాజగోపాల్ వంటి వ్యక్తులతో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న అనుభవాల జీవితాంతం గుర్తుండిపోతా యన్నారు. తాను గత మూడు సంవత్సరాల నుంచి సిపిఎం ఇందుకూరుపేట మండలం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కామ్రేడ్ టీవీవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలను చేపట్టామని, ఎన్నోసార్లు ప్రజా సమస్యలపై ఉన్నతాధికారులకు అర్జీ రూపంలో దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. వాటిలో ముఖ్యంగా అంగన్వాడీలకు అండగా ఉండి 30 రోజులకు పైగా ప్రభుత్వ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ప్రభుత్వాలు దిగివచ్చేట్లు చేసేమన్నారు. ముదివర్తి - ముదివర్తిపాలెం కాజ్వే నిర్మాణం, పెన్న పొర్లు కట్ట నిర్మాణం, గంగపట్నం పల్లిపాలెం బ్రిడ్జి నిర్మాణం, మైపాడు టూరిజం అభివద్ధి వంటి ఎన్నో ప్రజా ప్రయోజనకర ఉద్యమాలను చేపట్టిన ఘనత తమ హయాంలో సిపిఎం పార్టీకి దక్కుతుందన్నారు. తాను కార్యదర్శిగా ఉన్న సమయంలో సిపిఎం జిల్లా మహాసభలు, సిఐటియు జిల్లా మహాసభలు, కౌలు రైతు సంఘం జిల్లా మహాసభలు, ఐద్వా జిల్లా మహాసభలు, నిర్వహించి రాష్ట్రస్థాయిలో ఇందు కూరుపేట సిపిఎం పార్టీ మనుగడను చాటమన్నారు. ఎన్నో సమస్యలపై ప్రభుత్వాలను నిలదీసిన ఘనత ఇందుకూరు పేటలో సిపిఎం పార్టీకి దక్కుతుందన్నారు. తాను తుది శ్వాస వరకు ఎర్రజెండా తోని పయనం చేస్తానన్నారు. తనకు అన్ని సందర్భాల్లో వెన్నుదన్నుగా నిలిచిన కామ్రేడ్ టివివి ప్రసాద్ కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

యువతకు దిక్సూచి కార్పొరేటర్ నాగార్జున

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్



నాగార్జున, కార్పొరేటర్

కార్పొరేటర్ గా కష్టకాలంలో పార్టీకి అండగా వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతా యుతంగా పనిచేస్తున్న నెల్లూరు సిటీ 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. 2014 లో నాగార్జున తండ్రి కార్పొరేటర్ ఊటుకూరు మాధవయ్య అనారోగ్యం కారణంగా ఊటుకూరు నాగార్జున బాధ్యతలను తీసుకొని తన రాజకీయ ప్రయాణాన్ని మొదలు పెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బెదిరింపులకీ లొంగకుండా తన మనస్సాక్షిని నమ్ముకొని రాజకీయాల్లో కొనసాగారు. తన ముందున్న సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజాసేవ చెయ్యాలనే ఒకే ఒక్క సంకల్పంతో ముందుకి సాగారు. కరోనా సమయం లో ప్రభుత్వ సాయమే కాకుండా తన వ్యక్తిగత సాయాన్ని కూడా ఎంతో మంది ప్రజలకి అందించారు. 2021 లో జరిగిన మునిసిపల్ ఎన్నికలలో 13 వ డివిజన్ కార్పొరేటర్ గా భారీ మెజారిటీ తో విజయం సాధించారు. నాటి సిటీ ఎమ్మెల్యే మరియు మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సహకారంతో డివిజన్లో రోడ్లు డ్రైన్ల అభివద్ధి, అనేక పార్కుల నిర్మాణం, బలిజపాలెం లో పాఠశాల, ధోబీ ఘాట్ నిర్మాణం, పాత మిట్టపాలెం లో పాఠశాల, యలమవారిదిన్నెలో పీ.హెచ్.సి, నీటి వసతి, డివిజన్లో నూతన సబ్ స్టేషన్, ఎంతోకాలంగా దారి వసతి లేని ఎలమవారిదిన్నె స్మశానానికి రోడ్డు నిర్మాణం లాంటి ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేశారు. నవరత్నాలు పథకాలలో భాగంగా డివిజన్లో అర్హులైన అందరికీ ఆ సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా సాంకేతిక కారణాలతో పెన్షన్లు అందని వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా వెయ్యి రూపా యలు తన స్వంత నిధులు అందజేశారు. 2024 ఎన్నికల సమయంలో టీచర్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పనిచేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , కాకాణి గోవర్ధన్ రెడ్డి తన మీద పెట్టిన బాధ్యతను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లాలోని అందరు నాయకులు సమన్వ యకర్తలు మరియు యువజన విభాగం నియోజకవర్గ నాయ కులతో సమన్వయం చేసుకొంటూ అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. వ్యక్తిగతంగా కూడా హుందాగా వ్యవహరిస్తూ జిల్లాలోని యువతకి ఒక రోల్ మోడల్ గా చిన్న వయసులోనే పరిణితి చెందిన నాయకునిగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు.

నిరుద్యోగులకు స్ఫూర్తిదాయకం..సికందర్..!

ప్రజాశక్తి- నెల్లూరు సంక్షేమం



సికిందర్

నెల్లూరు నగరవాసులకు ఉషోదయ వేళ తేనీటి పానీయాలతో పలకరిస్తాయి సికిందర్ టీ దుకాణాలు. ఆటో రిక్షా కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు, వ్యాయామానంతరం సేద తీయడానికి ఈ దుకాణాలు గుర్తింపు నెలవుగా ఉన్నాయి. విద్యార్థులకు, ప్రయివేటు, ప్రభుత్వ ఉద్యోగులకు, రోజువారి కార్యకలాపాల వ్యాపారస్తులకు చర్చించుకునే కేంద్రాలుగా ఈ దుకాణాలు ఉన్నాయి. అందరికి అందుబాటు ధరలలో రుచికరమైన తేనీటీ పానీయాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఇంతటి వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేసిన అధినేత హులువల్లి మహమ్మద్ అఖిల్. ఈయన భత్కల్ కర్ణాటక రాష్ట్రంలో జన్మించారు. ఈయన జీవనం బాల్యం నుండి ఇప్పటివరకు నెల్లూరు లోనే సాగింది. అతని తండ్రి హోటల్స్ లలో వంట మనిషిగా పనిచేస్తూ పేదరికంలో జీవించారు. అఖిల్ తన విద్యాభ్యాసం నెల్లూరులోని విఆర్ స్కూలు, కాలేజీల్లో బిఎ పూర్తి చేశారు. చదువుకునే రోజుల్లో తండ్రికి సహాయంగా మూలపేటలోని టీ దుకాణంలో పనిచేసేవారు. అలా తన జీవన శైలిని కొనసాగిస్తూ పెళ్లి అయిన 17ఏళ్లకు విఆర్ లా కళాశాలలో బిఎల్ పట్టబద్రులయ్యారు. తన రోజువారి ప్రక్రియలో భాగంగా పుస్తక పఠనం అలవర్చుకున్నారు. వాటిలోని సారాంశాన్ని అర్థం చేసుకొని తన ఎదుగుదలకు ఉపయోగించుకున్నారు. ఇంత చదువుకొని కూడా ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థలపై ఆధారపడకుండా సొంతంగా చిన్న దుకాణం స్థాపించారు. ఇలా స్థాపించడం వెనక పేదరికం నుండి దుకాణాల యజమానిగా ఎదిగిన కథగా తెరపైకి వచ్చిన ముకుందర్ సికందర్ సినిమా ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. అందుకే తన వ్యాపారానికి సికిందర్ అని నామకరణం చేశాను అని చెప్పారు. 10 సంవత్సరాలలో నగరంలో 25 కి పైగా దుకాణాలు స్థాపింపజేసి ఎంతోమంది నిరుద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అంతేకాకుండా వందమందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వారి దగ్గర పనిచేస్తున్న కార్మికులకు ఖచ్చితత్వమైన రోజు వారి వేతనం, పండుగకు బోనసులు ఇచ్చి వారి ఉదారతను చాటుకున్నారు. ప్రభుత్వాలు తనకు అండగా నిలిచి రాయితీల ద్వారా సహాయం చేసినట్లయితే మరెన్నో టీ దుకాణాలు ఏర్పాటు చేసి చదువుకోని వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానంటున్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వాలపై ఆధార పడకుండా స్వయం ఉపాధి పైన దృష్టి సారించాలని అంటున్నారు..









రోబోటిక్ సహాయంతో

మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సతో ఖచ్చితం..

ప్రజాశక్తి-నెల్లూరు

రోబోటిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీ : తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలు:

జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీలలో మానవ తప్పిదాలను తగ్గించడం, కణజాల నష్టాన్ని తగ్గించడం, రోగి వేగవంతంగా కోలుకోవడం కోసం జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీల కోసం రోబోటిక్ వ్యవస్థను అభివృద్ధి చేశాం. జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీలలో నేడు రోబోటిక్ విధానం ఎంతో విలువైన మార్గంగా మారింది. ఉదాహరణకు కారు సెల్ఫ్ డ్రైవింగ్ కు వాడే మొబైల్ యాప్స సిరి, అలెక్సా మాదిరిగా ప్రజలు తమ పనులను మెరుగ్గా చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోట్ లు ఎంతో గానే ఉపయోగపడుతున్నాయి. వైద్య రంగంలో రోబోటిక్ విధానం ఒక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ శశిధర్ రెడ్డి తెలియజేశారు. (ప్రధానంగా జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీలలో రోబోటిక్ విధానం ఎంతో అత్యుత్తమైనదని అభిప్రాయపడ్డారు.

రోబోటిక్ జాయింట్ రీస్రేస్‌మెంట్ అంటే ఏమిటి?

గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు వైద్యులు సంప్రదాయ పద్ధతుల్లో చేసేవారు. ఈ విధానంలో జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీకి సంభందించి వైకల్యాలను అంచనా వేయడం, ఎముకకు ఎంత మేర కోత పెట్టాలో వైద్యులు స్వయంగా పరిశీలించేవారు. జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీలలో రోబోటిక్ విధానం ప్రవేశించిన తర్వాత వైకల్యం శాతాన్ని అది ఖచ్చితంగా నిర్ధారించడమే కాకుండా, కృత్రిమ మేధస్సుతోసర్జరీకి అవసరమైన మ్యాప్ ను తయారు రా ఇంప్లాంట్స్ ను అమర్చడానికి అనువైన ప్లేస్‌మెంట్‌ను వంద శాతం ఖచ్చితత్వంతో నిర్ధారిస్తుంది. రోబోటిక్ విధానంలో చేసే సర్జరీలతో సహజమైన ఎముకను, ఇతర కణాలను కాపాడగలం. ఫలితంగా 100 శాతం సక్సెస్‌తో రోబోటిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీ పూర్తి కాగలదు. ప్రధానంగా రోబోటిక్ విధానంలో శస్త్ర చికిత్సకు ముందే కంప్యూటర్ లో శస్త్ర చికిత్స తర్వాత ఎలా ఉండబోతుందో తెలుసుకునే అవకాశం ఉంది. అంతే కాకుండా రోబోటిక్ విధానంలో శస్త్ర చికిత్స నిపుణుడైన వైద్యుడు

వ్యక్తి మోకాలి నిర్మాణాన్ని అర్ధం చేసుకునే అవకాశం ఉంది. రోబోటిక్ శస్త్ర చికిత్సలో రక్తం అతి తక్కువగా కోల్పోవడంతో పాటూ తక్కువ నొప్పి, తక్కువ స్థాయిలోనే కణజాల నష్టం ఉంటింది. అంతే కాకుండా అమర్చిన ఇంప్లాంట్ దీర్ఘకాలంగా మన్నుత్రుంది. రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తర్వాత రోగి అదే రోజు నడవడం ప్రారంభించవచ్చు. కేవలం మూడు రోజుల్లోనే డిశ్చార్జ్ అవ్వవచ్చు. భవిష్యత్తులో అపరేషన్ అయిన రోజే డిశ్చార్జ్ అయ్యే నూతన విధానం కూడా రాబోతుంది.



రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

హిప్, మోకాలి మార్పిడి సర్జరీలలో మెరుగైన మెటల్, సిరామిక్ ఇంప్లాంట్స్ ను వాడినప్పటికీ అది సరైన ప్రదేశంలో అమర్చకపోతే సర్జరీ ఫలితం పూర్తిగా నెరవేరదు. ఈ రోబోటిక్ విధానంలో ఇంప్లాంట్స్ ఖచ్చితమైన ప్రదేశంలో అమర్చబడతాయి. కాబట్టి వంద శాతం ఫలితం నెరవేరుతుంది. పాత పద్ధతుల్లో మోకాలి ఆపరేషన్లు చేయించుకున్న కొంత మంది అసంతృప్తిగా వివిధ రకాల ఇన్ ఫెక్షన్లు ఎదుర్కొన్నట్లు మేము గమనించాం. అదే రోబోటిక్ విధానంలో జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీ చేయించుకున్న వాళ్లు పూర్తి స్థాయి సంతోషంతో పాటూ ఎలాంటి ఇతర సమస్యలు ఎదుర్కొన్నట్లు ఎక్కడా తమ దృష్టికి రాలేదు. పూర్తి స్థాయిలో వారు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రోబోటిక్స్ రెండు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తాయి. మొదటిది, రోగికి ప్రత్యేకమైన అత్యంత, ఖచ్చితమైన వ్యక్తిగత ప్రణాళికను రూపొందించడానికి ఇది సర్జన్‌కు సహాయపడుతుంది. రెండవ ప్రయోజనం. ఇది ఆధునిక సాంకేతికతను మిళితం చేసి, కృత్రిమ మోకాలి ఇంప్లాంట్స్ కు ఖచ్చితమైన ప్లేస్‌మెంట్‌ని అందిస్తుంది. 80-40 సంవత్సరాల పాటు మెరుగైన ఫలితాలను సాధించేలా చేస్తుంది. అంతే కాకుండా రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత స్విమ్మింగ్, సైక్లింగ్, వంటి వ్యాయామాలు కూడా చేసుకోవచ్చు. తక్కువ నొప్పి ఉంటుంది. మొత్తం మీద, రోబోటిక్ మోకాలి మార్పిడి జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తుంది, మరింత చురుకైన నొప్పి లేని జీవనశైలిని అందిస్తుంది.

రోబోటిక్ ద్వారా భవిష్యత్తుకు బాటలు

వైద్యులు శస్త్ర చికిత్సలు చేసే విధానాన్ని రోబోటిక్ గణనీయంగా మెరుగుపరిచింది. అందులో కీళ్ల మార్పిడి ఓ సంచలనం.



Dr. M.SASIDHAR REDDY
MS., (Ortho)
Robotic joint replacement
Arthoroscopy & Trauma urgeon

సాంకేతికత పెరుగుతున్న నేటి తరుణంలో తుంటి, మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలకు రోబోటిక్ విధానాన్నే రోగులు కోరుకుంటున్నారు. ఎందుకంటే ఖచ్చితత్వంతో ఆపరేషన్, దీర్ఘకాలిక జీవనశైలిని అందిస్తుంది కాబట్టి. భవిష్యత్తులో రోబోటిక్ లో ఇంకా అధునాతన, తాజా పరిజ్ఞానం రానుంది. ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సల్లో రోబోటిక్ విధానం అత్యంత విశ్వసనీయమైనదని అంతేకాక చికిత్స విధానం, రోగి పరిస్థితి ఆధారంగా ఫలితాలు మారవచ్చు.




ఇంజనీరింగ్ అధికారులతో మేయర్ సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతోన్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ విభాగం అధికారులతో మేయర్ స్రవంతి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగరవ్యాప్తంగా జరుగుతోన్న అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహించరాదన్నారు.వినాయక చవితి పండుగ సందర్భంగా ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని గణేష్ నిమజ్జనం ఘాట్, పెన్నా బ్యారేజీ తిక్కన పార్కు వద్ద నిమజ్జనం కోసం పనులను వేగవంతం చేయాలని మేయర్ సూచించారు.వర్షాకాలం నగరవ్యాప్తంగా లోతట్టు ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు మేయర్ సూచించారు. భారీ వర్షాలకు అండర్ బ్రిడ్జి ప్రాంతాలలో వర్షపు నీరు చేరి రవాణాకు అడ్డంకిగా మారకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది ని ఆదేశించారు. నగరవ్యాప్తంగా అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి 1½ సంవత్సరం కావస్తున్న పనులు ప్రారంభించకపోవడం, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి చేయవలసిన ప్రతిపాదనల ఆలస్యంపై మేయర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లైటింగ్ కార్మికులకు సకాలంలో జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం లో ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈఈ లు ,డీఈ లు,ఏఈలు, సూపరింటెండెంట్ , పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ ,డీఈ మరియు సిబ్బంది పాల్గొన్నారు.
















శుభాకాంక్షలు
45th ప్రజాశక్తి ANNIVERSARY
ప్రముఖ అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శిగినం సుబ్రమణ్యం
వైఎస్ఆర్‌సిపి నాయకులు, పల్లిపాలెం, ఇందుకూరుపేట



శుభాకాంక్షలు
45th ప్రజాశక్తి ANNIVERSARY
వ్యవస్థ మార్పు కోసం అభ్యుదయ సమాజ నిర్మాణం కోసం
అక్షర సత్యాలతో ఆశయ సాధనతో అక్షర సమరం కొనసాగిస్తూ...
45 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ప్రజాశక్తి దినపత్రికకు ఇవే మా శుభాకాంక్షలు
సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం
కోవూరు



ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో
అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన
ప్రజాశక్తి తెలుగుదినపత్రిక
45వ వార్షికోత్సవ వేడుకలు
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
బూదూరు పద్మావతి
తహశీల్దార్, టి.పి.గూడూరు
డీలర్స్ అసోసియేషన్
టి.పి. గూడూరు మండలం.


45 Prajasakti Telugu Daily
ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
ప్రముఖ అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి
దినపత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
దొర్నాదుల శ్రీనివాసులు
కాకుపల్లి (గమళ్ళపాలెం)
టి.పి.గూడూరు మండలం
దొర్నాదుల కోటేశ్వర రావు
కాకుపల్లి (గమళ్ళపాలెం)
టి.పి.గూడూరు మండలం


శుభాకాంక్షలు
45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం అంటూ..
ప్రతినిత్యం ప్రజల సమస్యల
పరిష్కారం కోసం పనిచేస్తూ..
ఉద్యోగ, ఉపాధ్యాయ,
కార్మికుల పక్షాన నిలబడి
వారి హక్కుల కోసం పనిచేస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక కు
విలేకరులకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మన్నెం జితేంద్ర గౌడ్
టీడీపీ కార్యదర్శి
టిపి గూడూరు మండలం
కొణతం రఘుబాబు
టీడీపీ మండల అధ్యక్షులు
ఎంపిటిసి, నరుకూరు, టిపి గూడూరు మండలం


ప్రజాశక్తి కి
శుభాకాంక్షలు
45th ప్రజాశక్తి ANNIVERSARY
ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తూ..
కార్మిక, కర్షక, ఉద్యోగుల సమస్యలపై
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ముద్దా శ్రీహరి
గొల్లపాలెం గ్రామం, మండపం పంచాయితీ, టిపి గూడూరు మండలం


45 Prajasakti Telugu Daily
ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
నిరంతర వార్తా స్రవంతి ప్రజాశక్తి
ప్రజలకోసం.. ప్రగతి కోసం..
ప్రతినిత్యం నిస్పాక్షిక కథనాల
మణిహారం ప్రజాశక్తి దినపత్రిక
ప్రజాకోణంలో ముందుకు దూసుకెళ్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
మరియు జర్నలిస్టు మిత్రులకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మైపాటి కోటేశ్వర రావు
సిపిఎం మండల కార్యదర్శి, ఇందుకూరుపేట



శుభాకాంక్షలు
45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
ప్రగతిబాటన సాగాలని కోరుకుంటూ...
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాయుడు సురేష్
సర్పంచ్, కుడితిపాలెం గ్రామ పంచాయితీ
ఇందుకూరుపేట మండలం


శివ శంకర్ ట్రాక్టర్ స్పేర్స్
హోల్‌సేల్ & రిటైల్
శ్రీ గణేష్ ట్రేడర్స్
Plot No.176, Autonagar main Road, Nellore.
P. Shankar
98490 48384


శుభాకాంక్షలతో...
45
నిత్యం ప్రజా సమస్యలను
వెలికితీస్తూ..
ప్రజలను చైతన్యం చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
షేక్.కరిముల్లా
42వ డివిజన్ కార్పొరేటర్, నెల్లూరు.


శుభాకాంక్షలు
45 Prajasakti Telugu Daily
ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తూ..
కార్మిక, కర్షక ఉద్యోగుల సమస్యలపై అక్షరసమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయ రియల్ఎస్టేట్ - నెల్లూరు
మీ పెట్టుబడితో మొదటి అడుగు మీరు వెయ్యండి
మీ లాభాల రెండో అడుగు మేము అవుతాం
CALL US FOR MORE INFO :
+91 8074371007
www.srearealestates.com
SREA INFRA DEVELOPERS
WHERE DREAMS COME TRUE
Dr.K.Babu Augustus
Chairman & Managing Director


45th ప్రజాశక్తి ANNIVERSARY
ప్రజాశక్తికి శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా అక్షరసమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీనివాస్ స్కాన్ సెంటర్
డా॥ ఎస్.శ్రీనివాస్, M.B.B.S., D.M.R.D.,
రేడియాలజిస్ట్
పొగతోట, నెల్లూరు.


శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షమై. ప్రతివాదం - ప్రజాహితమై.
ప్రతిక్షణం - ప్రజాకోణంగా ప్రగతి బాటన సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రిక 44 వసంతాలు పూర్తిచేసుకొని
45వ వసంతంలోకి పయనిస్తున్న సందర్భంగా
వార్షికోత్సవ శుభాకాంక్షలు
సిహెచ్.చంద్రశేఖర్
A.E., R & B., కోవూరు డివిజన్


ప్రజాశక్తి కి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి దినపత్రిక ప్రగతి బాటన సాగాలని కోరుకుంటూ..
ప్రజాశక్తి దినపత్రికకు సిబ్బందికి మరియు విలేకర్లకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని (ఆర్.కె.)
సైదాపురం - ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా


ప్రజాశక్తి కి శుభాకాంక్షలు..
ప్రతి అక్షరం - ప్రజల పక్షమై !
ప్రతివాదం - ప్రజాహితమై !!
ప్రతిక్షణం - ప్రజా కోణంగా !!! ప్రగతి బాట సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎస్‌కె.మౌలాలి
దూదేకుల (నూర్‌బాషా)
బుచ్చిరెడ్డిపాలెం మండల అధ్యక్షులు
చిలకల బాలా కుమార్
10వ వార్డు ఇన్‌ఛార్జ్
మాజీ ఎంపీటీసీ, బుచ్చిరెడ్డిపాలెం



ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
45th ANNIVERSARY
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు
ఎం.పి., నెల్లూరు.
ఫౌండర్ ఛైర్మన్, వి.పి.ఆర్.ఫౌండేషన్
శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు
కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు
టి.టి.డి. బోర్డు మెంబర్
వ్యవస్థ మార్పు కోసం.. అభ్యుదయ సమాజ నిర్మాణంకోసం..
అక్షరసత్యాలతో.. ఆశయసాధనలో .. అక్షరసమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తిరువాయిపాటి ప్రసాద్
టీడీపీ 1వ వార్డు ప్రధాన కార్యదర్శి,
కట్టుబడిపాలెం, బుచ్చిరెడ్డిపాలెం మండలం


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
ప్రముఖ అభ్యుదయ పత్రిక "ప్రజాశక్తి"
దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కోవూరు గ్రామంలో శంకర్ మైక్ & లైటింగ్ &
హైరర్స్ షాపు నిర్వహిస్తూ.. గత 30 సంవత్సరాలుగా
గ్రామంలో అందరి మన్ననలు పొందుతూ..
అంచలంచలుగా వ్యాపార అభివృద్ధి చెందాలని కోరుకూంటూ...
మా వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతున్న కస్టమర్ దేవుళ్ళకు
వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ.. మీ...
సెల్: 98855 68415
ప్రొ॥ వి.రాజా
శంకర్ మైక్ & లైటింగ్ & హైరర్స్
మా వద్ద డి.జె.సౌండ్ సిస్టమ్, వైట్ క్లాత్ పందిళ్లు, జనరేటర్లు బాడుగకు ఇవ్వబడును.
మెయిన్ బజార్ కోవూరు, నెల్లూరు జిల్లా.


లైఫ్ కేర్
జనరల్ & డయాబెటిక్ క్లినిక్
సెల్: 86391 80993
బాంబే రోడ్డు, బుచ్చిరెడ్డిపాలెం
మా ప్రత్యేకతలు
షుగర్
గ్యాస్ట్రబుల్
రక్తహీనత
బి.పి.
డిప్రెషన్
వైరల్
థైరాయిడ్
తలనొప్పి
మలేరియా
ఆస్తమా
కండరాలు
టైఫాయిడ్
అలర్జీ
కీళ్ళనొప్పులు
డెంగ్యూ
అన్ని రకాల జ్వరాలకు చికిత్స చేయబడును
ఇసిజి (గుండె పరీక్ష) సౌకర్యం కలదు.
డా॥ ఎస్.అబ్దుల్ సమద్ నజీర్
MBBS (MD-EUROPE), D.Diab
ఫిజిషియన్ & షుగర్ వ్యాధి నిపుణులు


ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ
ఘాటు రుచి సువాసన కమ్మదనానికి
లంగర్ చుట్టలు
డబుల్ గ్యాలం బీడి
SMOKING KILLS
SAFETY MATCHES
MFD.BY:M/s. MD.GHOUSE MOHIADDIN
SAHEB & BROS, NELLORE (A.P.)., PH:0861-2331099


అనన్య
డయాబెటిక్ & జనరల్ క్లినిక్
శేఖర్ రెడ్డి హాస్పిటల్ ప్రక్కన, చెన్నూరు రోడ్, బుచ్చిరెడ్డిపాలెం, శ్రీరాములు నెల్లూరు జిల్లా. సెల్ : 8143636326.
షుగర్, బి.పి., థైరాయిడ్, ఊపిరితిత్తులు, లివర్, కిడ్నీ, పచ్చకామెర్లు, తెల్లకామెర్లు, పాముకాటు, తేలుకాటు, పాయిజినింగ్, అల్సర్లు, ఆస్తమా, అజీర్ణం, మలబద్ధకం, ప్రొస్టేట్ వాపు(మూత్రనాళ ఇబ్బందులు), నరములు, సెక్స్ మరియు సుఖవ్యాధులు, మొ॥లగు వ్యాధులకు చూడబడును.
డా॥ కామాక్షయ్య
M.B.B.S., F.Diab (IMA)
షుగర్ వ్యాధి నిపుణులు మరియు ఫ్యామిలీ ఫిజిషియన్


డా॥ యమ్. మధు
సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు అందుబాటులో ఉంటారు.
MBBS., DNB(General Medicine)
కన్సల్టెంట్ ఫిజిషియన్ & డయాబెటాలజిస్ట్
బి.పి., షుగర్, థైరాయిడ్, గుండె సమస్యలు, గ్యాస్ట్రిక్ సమస్యలు, లివర్ సమస్యలు, కిడ్నీ సమస్యలు, నరాల సమస్యలు, మెదడు సమస్యలు, విష జ్వరాలు, డెంగీ, మలేరియా, ఊపిరితిత్తుల సమస్యలు మొ॥లగు వ్యాధులకు చూడబడును.
డా॥ కె. భార్గవి
M.D (General Medicine), D.M. (Cardiology)
గుండె వ్యాధుల వైద్య నిపుణులు
(ప్రతి నెల 3వ ఆదివారం అందుబాటులో ఉంటారు)
ఛాతిలో నొప్పి, ఛాతిలో మంట, ఆయాసము, గుండె దడ, గుండె నొప్పి, హార్ట్ ఎటాక్, బైపాస్ సర్జరీ, అలసట వలన కలుగు హృద్రోగ సమస్యలు, వాల్వు (కవాటముల సమస్యలు),షుగర్ మరియు కొలెస్ట్రాల్ వలన కలుగు గుండె వ్యాధులు, బైపాస్ మరియు స్టంట్స్ చేయించుకున్న పేషంట్ల సమస్యలు, 2D ECHO సౌకర్యం కలదు మొ॥లగు వ్యాధులకు చూడబడును.
•24 గం॥లు అడ్మిషన్ సౌకర్యం కలదు •24 గం॥లు ఫార్మసి సౌకర్యం కలదు •24 గం॥లు ఎమర్జెన్సీ ఫస్ట్‌ఎయిడ్ కేర్ సౌకర్యం కలదు
•24 గం॥లు డిజిటల్ ఎక్స్‌రే, డిజిటల్ ల్యాబ్ సౌకర్యం కలదు •ఇ.సి.జి. •ఆక్సిజన్ నెబులైజర్ కలదు. Ph :8143636326.

ప్లాస్టిక్ సర్జరీలకు 'ఎస్ఆర్ ఆకృతి'



ప్రజాశక్తి-నెల్లూరు

ప్లాస్టిక్ సర్జరీలకు 'ఎస్ఆర్ ఆకృతి ప్లాస్టిక్ సర్జరీ రెడిస్కవర్ ఎయిస్థెటిక్ హెల్త్‌కేర్ హాస్పిటల్' నిలయంగా మారింది. సర్జరీలకు వచ్చే వారికి ఆధునిక సదుపాయాలతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా లేజర్ స్కానింగ్ ద్వారా నిర్వహిస్తారని డాక్టర్ శిరీషరాజేష్ తెలియజేశారు. ఈ హిస్పిటల్‌లో మరిని విషయాలు ఆమె మాటల్లోనే..

ప్రశ్న : గైనకోమాస్టియా అంటే ఏమిటి?

జవాబు : గైనకోమాస్టియా అనేది మగవారిలో గ్లాండ్ టిష్యూ, కొవ్వు పెరగడం వల్ల ఛాతీ భాగం పెరగడం. ఇది కేవలం కొవ్వు మాత్రమే కాదు – నిజమైన రొమ్ము గ్రంథులు కూడా ఉంటుంది. స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ సరిగ్గా చూసి, సరైన చికిత్స పథకం సూచిస్తారు.

ప్రశ్న. ఇది ఎందుకు వస్తుంది?

జవాబు : హార్మోనల్ అసమతుల్యత – టెస్టోస్టెరోన్ తగ్గడం, ఈస్ట్రోజెన్ పెరగడం. పుబర్టీ సమయంలో హార్మోన్ల సహజ మార్పులు. కొన్ని మందులు – స్టెరాయిడ్స్, హార్ట్, లివర్, కిడ్నీ సంబంధిత మందులు. జీవనశైలి కారణాలు – జంక్ ఫుడ్, మద్యపానం, మందులు, లివర్, కిడ్నీ, థైరాయిడ్ సమస్యలు స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ కారణం గుర్తించి, సురక్షితమైన చికిత్స సూచిస్తారు.

ప్రశ్న : ఇది ప్రమాదకరమైన వ్యాధా?

జవాబు : కాదు. గైనకోమాస్టియా జీవనానికి ప్రమాదకరం కాదు. కానీ ఛాతీ ఆకారం మానసిక శాంతి, ఆత్మవిశ్వాసం మీద ప్రభావం చూపవచ్చు. ప్లాస్టిక్ సర్జన్ సౌందర్య పరమైన పరిష్కారం అందిస్తారు.

ప్రశ్న : సర్జరీ తప్పనిసరా..?

జవాబు : అవును. శాశ్వత ఫలితాల కోసం గ్లాండ్ తొలగింపు మరియు ఆధునిక లిపోసక్షన్ అవసరం. స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ సహజ ఛాతీ ఆకారం కోసం శస్త్రచికిత్స చేస్తారు.

ప్రశ్న : సర్జరీ ఎలా చేస్తారు?

జవాబు : నిప్పుల్ దగ్గర చిన్నకోత ద్వారా గ్లాండ్ తొలగించి, లిపోసక్షన్ ద్వారా ఛాతీ ఆకారం సరిచేయడం. స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ మచ్చలు తగ్గించి, సహజ ఆకారం ఇస్తారు.

ప్రశ్న : సర్జరీకి ఎంత సమయం పడుతుంది.. సర్జరీ తర్వాత నొప్పి ఎక్కువ ఉంటుందా?

జవాబు : సాధారణంగా 1–2 గంటలు. అదే రోజు డిశ్చార్జ్ సాధ్యం. స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ సురక్షితంగా, సులభంగా శస్త్రచికిత్స చేస్తారు. శస్త్రచికిత్స మత్తులో జరుగుతుంది కాబట్టి నొప్పి తక్కువ. తరువాత మందులు తీసుకుంటే సులభం. ఆధునిక లిపోసక్షన్ వలన రికవరీ వేగంగా ఉంటుంది.

ప్రశ్న : సర్జరీకి ఎంతమేర ఖర్చు అవుతుంది?

జవాబు : ఎస్ఆర్ ఆకృతి ప్లాస్టిక్ సర్జరీ లో తక్కువ ఖర్చుకే ఆధునిక గైనకోమాస్టియా చికిత్స అందిస్తుంది. స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ ద్వారా సురక్షితంగా, ఫలితవంతంగా జరుగుతుంది.

ప్రశ్న : రికవరీకి ఎంత సమయం పడుతుంది?

జవాబు : సర్జరీ తర్వాత ఒక రోజు లోనే లైట్ వాకింగ్ సాధ్యం. 4–6 వారాల పాటు భారీ వ్యాయామాలు మానాలి. రెగ్యులర్ ఫాలో–అప్ స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ సూచనలతో జరగాలి.

ప్రశ్న : ఎవరికీ ఎక్కువగా వస్తుంది?

జవాబు : పుబర్టీలో ఉన్న బాలకులు. అధిక బరువు వుండే పురుషులు. జిమ్ లో స్టెరాయిడ్స్ వాడే వారు. హార్మోనల్ అసమతుల్యత ఉన్న వారు. స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ సరిగా పరీక్షలు చేసి సూచనలు ఇస్తారు.

ప్రశ్న : కేన్సర్ ప్రమాదం ఉందా?

జవాబు : సాధారణ గైనకోమాస్టియా వల్ల కేన్సర్ ప్రమాదం లేదు. ఎవరైనా గట్టి గడ్డలు లేదా నిపల్ నుండి నీరు వస్తే స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ వెంటనే చూడాలి.

ప్రశ్న : సర్జరీ తర్వాత ఏయే జాగ్రత్తలు పాటించాలి?

జవాబు : కంప్రెషన్ గార్మెంట్ తరచూ ధరించాలి. 4–6 వారాల వరకు భారీ వ్యాయామం మానాలి. మందులు పూర్తిగా తీసుకోవాలి. ఫాలో అప్ చెప్పినట్టుగా స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ సూచనల ప్రకారం పాటించాలి.

ప్రశ్న : గైనకోమాస్టియా ఉన్నవారు జిమ్‌కి వెళ్ళొచ్చా?

జవాబు : వెళ్లొచ్చు కానీ, సాధారణ వ్యాయామం మాత్రమే చేయాలి. కానీ శాశ్వత ఛాతీ ఆకారం కోసం స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ లిపోసక్షన్ ద్వారా ఛాతి మార్చుకోవడం సాధ్యం.

ప్రశ్న : సర్జరీ నొప్పికరమా?

జవాబు : చిన్న కొత మాత్రమే ఉంటుంది. ఆధునిక లిపోసక్షన్ వలన టిష్యూ దెబ్బతినకుండా చేయొచ్చు .

ప్రశ్న : పెళ్లి ముందు సర్జరీ చేయొచ్చా?

జవాబు : అవును. చాలామంది స్పెషల్‌యిజ్డ్ ప్లాస్టిక్ సర్జన్ సర్జరీ చేయించుకుని పెళ్లికి ముందు ఆత్మవిశ్వాసం పొందుతారు.


ప్రశ్న . ఈ సమస్య వంశపారంపర్యంగా మాత్రమే ఉంటుందా?

జవాబు : కొంత వంశ పారంపర్యంగా ఉండొచ్చు. ఎక్కువగా హార్మోన్లు , జీవన శైలి కారణాలే.











తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం

- ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణులు
రఘురాం ఆర్థోపెడిక్ సెంటర్ వైద్యులు డాక్టర్ ఎం.రఘురామయ్య



ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం

తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఆర్థోపెడిక్ వైద్య సేవలు తాము అందిస్తున్నట్లు డాక్టర్ ఎం.రఘురామయ్య ప్రజాశక్తికి తెలిపారు. ప్రతి రోగిపైన ప్రత్యేకమైన శ్రద్ధ, రోగి అవసరాలకు తగిన విధంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. రోగులకు సుఖంగా, నమ్మకంగా వైద్య సేవలు అందించడానికి ఆధునిక సాంకేతికతతో కూడిన, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. తమ హాస్పిటల్లో అధునాతన పరికరాలైన లుమినార్ ఫ్లో ఆపరేషన్ థియేటర్, సిఆర్మ్, డిజిటల్ ఎక్సరే, ఆర్థోస్కోపీ, ఆర్థోప్లాస్టి, వంటి సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎముకలు, కీళ్ల సమస్యలకు చికిత్స చేయడంతో పాటు, రోగులు ముందస్తుగా ప్రమాదాలను గుర్తించి ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి సహాయం చేసేలా వారికి అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఆర్థోపెడిక్ వైద్య సేవలలో అనుభవం ఉన్న వ్యక్తిగా రోగికి అర్థమయ్యేలా సరళమైన పదాలతో రోగులకు తమ ఆరోగ్యంపై అవగాహన పెంపొందిస్తున్నా మన్నారు. తమ హాస్పిటల్లో ఆర్థోపెడిక్ వైద్య సేవలతో పాటు డాక్టర్ ఎస్. దేవసేన ఆధ్వర్యంలో చర్మవ్యాధులు చికిత్సలు, డాక్టర్ ఎం.ఇంద్ర కుమార్ వర్మ ఆధ్వర్యంలో ఆర్థోస్కోపీ, స్పోర్ట్స్ మెడిసిన్, ఆర్తో ప్లాస్టి, జాయింట్ ప్రీజర్వేషన్ ప్రొసీజర్ సేవలు, డాక్టర్ సి. లిపిక ఆధ్వర్యంలో జనరల్ వైద్య చికిత్సలు చేస్తున్నామన్నారు. రోగుల సౌకర్యార్థం తమ వైద్యులు 24 గంటలు హాస్పిటల్లో అందుబాటులో ఉంటున్నారన్నారు.

'ఆర్కా'లో సురక్షితమైన కంటి ఆపరేషన్లు

డాక్టర్ ఓ గోపాలకృష్ణ ఆర్కా కంటి హాస్పిటల్


Dr. O. గోపాల కృష్ణ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రపంచ ప్రామాణికమైన అద్వితీయ సదుపాయాలు అత్యంత అనుభవం కలిగిన నైపుణ్యమైన వైద్యులతో సంపూర్ణ, సమున్నతంగా నాణ్యమైన, సురక్షితమైన కంటి ఆపరేషన్లు ఆర్కా కంటి హాస్పిటల్లో చేస్తున్నామని డాక్టర్ ఓ.గోపాలకృష్ణ ప్రజాశక్తికి తెలిపారు. నెల్లూరు చుట్టుపక్కల, జిల్లాలోని పేదలకు, రోగులకు ఖచ్చితమైన అధునాతనమైన క్లినికల్ సేవలు తాము అందిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయిలో అధునాతనమైన పరికరాలు సహాయంతో నాణ్యమైన సురక్షితమైన కంటి ఆపరేషన్లు ఆర్కాలో అందుబాటులోకి తెచ్చామన్నారు. తమ హాస్పిటల్లో ఆధునిక పరికరాలైన సిగ్నేచర్ ప్రోఫాకో యంత్రం, లుమేరా 300 మైక్రోస్కోప్, స్టార్ 54 లేజర్, పెంటకామ్, చైర్ యూనిట్, స్లిట్ ల్యాంపు, సైబర్ చార్ట్, లెన్సో మీటర్ సీఎల్ 300, ఐ కేర్ టోన్ మీటర్ ,ఫోటో స్లిట్లంప్, వేవ్ స్కాన్, యాగ్ లేజర్, ఆకుపచ్చ లేజర్, హమ్ ఫ్రీ ఫీల్డ్, మార్వెల్ బి స్కాన్, వంటి పరికరాలతో చికిత్సలు చేస్తున్నామని తెలిపారు. భారతదేశ ఆరోగ్య రాజధానిగా పిలవబడే చెన్నైకి దగ్గరగా నెల్లూరు ఉందన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి 2023లో నెల్లూరు నగరంలోని పొగతోటలో ఆర్కాకంటి ఆసుపత్రిని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రోగుల అంచనాలకు అనుగుణంగా తమ హాస్పిటల్లో అత్యుత్తమమైన నాణ్యతతో కూడిన ఆపరేటింగ్ వెంటిలేటెడ్ గదులు, పరీక్ష గదులతో నిర్మించామన్నారు. నేత్ర వైద్య రంగంలో తమకు అపారమైన అనుభవం ఉన్నందున విజయవంతమైన నేత్ర శాస్త్ర చికిత్సలు చేస్తున్నామని తెలిపారు. రోగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆధునిక నిర్మాణాలు, రోగుల సౌకర్యం కోసం వారి భద్రత కోసం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు, కళ్ళజోళ్ళు తమ ఆసుపత్రి ప్రాంగణంలో అందుబాటులో ఉంచామన్నారు. వృద్ధులు నడవలేని వారికోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. రోగి భద్రత, సౌకర్యం కోసం అత్యాధునిక పడకగదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని రకాల కంటి చికిత్సలు ఆధునిక ప్రమాణాలు కలిగిన ఆధునిక పరికరాలతో చేస్తున్నామని ఆయన వివరించారు.

'కిమ్స్'లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

- టి.గిరి నాయుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కిమ్స్ హాస్పిటల్స్



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా ప్రజలు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల కోసం వ్యయ ప్రయాసలు కోర్చి చెన్నై, తిరుపతి వంటి నగరాలకు వెళ్లాల్సిన పని లేకుండా నెల్లూరు పట్టణంలోనే ఒక అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కీర్తిశేషులు బొలినేని రమణయ్య దంపతులు జూన్ 2000 సంవత్సరంలో బొల్లినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను నెల్లూరు నగరంలో ఏర్పాటు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు ప్రజాశక్తికి తెలిపారు. నెల్లూరు, చుట్టుపక్కల జిల్లాలలోని ప్రజానీకానికి 22రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ ఇటీవలే 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నారు. బొలినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో 250 పడకలతో 22 రకాల సూపర్ స్పెషాలిటీలతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 50 మంది కన్సల్టెంట్స్, 30 మంది జూనియర్ డాక్టర్లు, 180 మంది నర్సింగ్ సిబ్బంది, 60 మంది టెక్నీషియన్లు, 120 మంది హౌస్ కీపింగ్ సిబ్బంది, 250 మంది ఇతర సిబ్బంది రోజు 24 గంటల పాటు మూడు షిఫ్ట్‌లలో పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. అత్యాధునికమైన క్లినికల్ లేబరేటరీలో బిఎస్ 400 ఆటో అనలైజర్‌తో వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. డిజిటల్ ఎక్సరే, అల్ట్రా సౌండ్ స్పైడర్, అత్యంత ఆధునికమైన ఎంఆర్ఐ 1.5, మెమోగ్రఫీ, ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అత్యవసర చికిత్సకు గానూ ఎల్లప్పుడూ క్యాజువాలిటీ, ఇంటెన్సివ్ కేర్, కరోనరీ కేర్ యూనిట్ మెడికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, న్యూరో ఇంటెన్సివ్ కేర్ యూనిట్, కార్డియో థోరాసిక్ సర్జరీ విభాగం, చిన్నపిల్లలకు పురిటి పిల్లలకు, ఇంటెన్సివ్ కేర్ యూనిట్, 15 డయాలసిస్ పరికరాలతో ఎల్లప్పుడూ సేవలందించే నెఫ్రాలజీ విభాగం ఏర్పాటు చేశామన్నారు. కార్డియాలజీ సర్జరీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, పల్మనాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, అనస్థీషియా, రేడియోలజీ, ఎండోక్రైనాలజీ విభాగాలతో పాటు మెడిసిన్, సర్జరీ, గైనిక్, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్స్, ఇ.ఎన్.టి, డెంటల్ విభాగాలు ఎల్లవేళలా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మెడికో లీగల్, ఆర్టిఎ యాక్సిడెంట్ కేసులు అన్నివేళలా చూడబడుతున్నాయన్నారు. అత్యవసర కేసులు చూసే వార్డులలో అత్యంత ఆధునికమైన మానిటర్లు, వెంటిలేటర్లు, డిఫ్రిబి లీటర్లు, సెంట్రల్ ఎయిర్ కండిషన్ సౌకర్యాలతో పాటు అంబులెన్స్ సర్వీస్‌లో ఎల్లవేళలా అందుబాటులో ఉంచామన్నారు. 25 సంవత్సరాల కాలంలో 1,16,760 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. వీరిలో 7250 మందికి గుండె వ్యాధులకు శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు .ఈ హాస్పటల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన విభాగము కార్డియాలజీ, సిటీ సర్జరీ అని పేర్కొన్నారు. తక్కువ సమయంలోనే ఎక్కువమంది హృద్రోగులకు సేవాలాందించామన్నారు. స్థానిక దాతల సహకారంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చిన్నారి ఆర్ట్ ఫౌండేషన్ ఏర్పరచి 134 మంది బాలబాలికలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందామన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల సిబ్బందికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. చుట్టుపక్కల గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విశిష్టమైన వైద్య సేవలను అందించిన ఘనత బొలినేని ఆసుపత్రికి దక్కుతుందని తెలిపారు. కేవలం వైద్య సేవలు అందించడమే కాకుండా సమాజంలో వైద్య సేవలు అందించడానికి కావలసిన స్పెషలిస్ట్ డాక్టర్లకు డి.ఎన్.బి కోర్సులో శిక్షణ ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా ధనలక్ష్మీపురంలో ఉన్న బొల్లినేని నర్సింగ్ కాలేజ్, నర్సింగ్ స్కూల్ మరియు పారామెడికల్ స్కూల్లోని నర్సింగ్ విద్యార్థులకు, టెక్నీషియన్ కోర్సులు చదివే వారికి కావాల్సిన శిక్షణ అందిస్తున్నామన్నారు. బొల్లినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో కడప మరియు కావలి పట్టణాలలో డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహిస్తూ ఉన్నామన్నారు. ఇన్ని రకాలుగా ఇన్ని రంగాలలో విశిష్ట వైద్య సేవలు అందిస్తూ వారి తల్లిదండ్రుల చిరకాల కోరికను తీర్చడం కోసం అహోరాత్రులు శ్రమిస్తున్న బుల్లినేని కృష్ణయ్య, బొల్లినేని సీనయ్య, డాక్టర్ బొల్లినేని భాస్కరరావు సేవలు జిల్లా ప్రజలు మరువలేనివని కొనియాడారు. నెల్లూరు, చుట్టుపక్కల జిల్లా ప్రజలకు ఇప్పటివరకు అందించిన సేవలను కొనసాగిస్తూ రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆయన ప్రజాశక్తికి తెలిపారు.

నొప్పుల చికిత్సకు ప్రత్యేక క్లినిక్



ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం

నెల్లూరు నగరంలోని పొగతోట, పి.ఎల్.రావు వీధిలో "రాజ్ పెయిన్ క్లినిక్"ను ఇంటర్వెన్షనల్ పెయిన్ స్పెషలిస్టు క్లినిక్‌ను స్థాపించినట్లు డాక్టర్ పి.రాజ్ మోహన్ రెడ్డి ప్రజాశక్తికి తెలిపారు. ఈ క్లినిక్లో ఆపరేషన్ అవసరం లేకుండా అన్ని రకాల నొప్పులకు ఆధునిక ఇంటర్వెన్షనల్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో స్కానర్ సాయంతో నొప్పి ఉన్న ప్రదేశాన్ని ఖచ్చితంగా గుర్తించి, సూదుల్లాంటి పరికరాలతో నాన్-సర్జికల్ ఇంటర్వెన్షనల్ చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. దుష్ప్రభావాలు తక్కువగా ఉండటం, ఫలితాలు త్వరగా కనబడటం ఈ విధానాల ముఖ్య విశేషాలు అన్నారు. మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, మెడ-భుజ నొప్పులు, వెన్నెముక సమస్యలు, డిస్క్ సమస్యలు, సయాటికా, స్పాండిలోసిస్, స్పోర్ట్స్ ఇంజురీస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫైబ్రోమయాల్జియా, నరాల నొప్పులు, తలనొప్పులు, మైగ్రేన్, క్యాన్సర్ నొప్పులు, కడుపు నొప్పులు మొదలైన చికిత్సలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ చికిత్సల కోసం ఆసుపత్రిలో అడ్మిషన్ అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో, ఎక్కువ కాలం మందులు వాడాల్సిన అవసరం లేకుండా, రోగులు తమ సాధారణ జీవనశైలికి త్వరగా తిరిగి వెళ్లగలుగుతారని డాక్టర్ రాజ్ మోహన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి అధునాతన చికిత్సలతో నొప్పులకు శాశ్వత పరిష్కారం ఇవ్వగలిగే కేంద్రం నెల్లూరులోనే తొలిసారిగా ప్రారంభించబడ్డదని, ఇది దక్షిణాంధ్రకు గర్వకారణమని పేర్కొన్నారు. వివరాలకు రాజ్‌పెయిన్ క్లినిక్, పిఎల్ రావు వీధి, మొబైల్ నెంబర్ 9121217575 నెల్లూరులో సంప్రదించాలన్నారు.

ప్రధాన ఇంటర్వెన్షనల్ చికిత్సలు

- పి ఆర్ పి థెరపి
- జి ఎఫ్ సి థెరపి
- విస్కోసప్లిమెంటేషన్?
- ట్రిగ్గర్ పాయింట్ ఇంజెక్షన్స్
- సింపతేటిక్ న్యూరాలసిస్
- ప్లెక్సస్ బ్లాక్స్
- ఎపిడ్యూరల్ ఇంజెక్షన్స్
- ఇంట్రా ఆర్టిక్యులర్ ఇంజెక్షన్స్

అందుబాటులో ఉన్నాయన్నారు.

'సింహపురి'లో అత్యున్నత విద్యా ప్రమాణాలు

- ప్రజాశక్తి ఇంటర్వ్యూలో సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్స్ ఛైర్మన్ శివకుమార్ వెల్లడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత విద్యా ప్రమాణాలతో కూడిన స్కూల్స్ కేవలం పెద్దపెద్ద నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితమవుతూ వచ్చాయి. ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు కలిగిన స్కూల్స్ అందుబాటులోకి వస్తున్నాయి. అయితే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం పేడూరు పంచాయతీలో అత్యున్నత విద్యా ప్రమా ణాలతో ఇటీవలే ఓ స్కూల్ వెలసింది. అదే సిం హపురి ఇంటర్నేషనల్ స్కూల్. దాంతో గ్రామీణ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య ను అందించే తొలి స్కూల్గా సింహపురి ఇంటర్నే షనల్ విద్యా సంస్థలకు గుర్తింపు లభించినట్లు యింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్, ఛైర్మన్ దగ్గు శివకుమార్ 'ప్రజాశక్తి ఇంటర్వ్యూ చేసింది. గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు ఉద్దేశం ఆయన మాటల్లోనే...

ప్రశ్న : పల్లెలో అంతర్జాతీయ స్కూల్ ఆలోచన ఎందుకొచ్చింది.?

జవాబు : ఆర్థిక స్థోమత కలిగిన తల్లిదండ్రులు మాత్రమే తమ బిడ్డలను ఇంటర్నేషనల్ స్కూల్లో చదివిస్తుంటారు. అయితే తమ బిడ్డలను అంతర్జాతీయ విద్యాస్థాయి ప్రమాణాలు కలిగిన స్కూల్లో చదివించాలన్న ఆశ సామాన్య, మధ్య కుటుంబాల వారిలో కూడా వుండడం సహజం. అయితే పట్టణాలు, నగరాలకు తమ బిడ్డలను పంపి చదివించే స్థోమత లేకపోవడంతో మిన్న కుండి పోతున్నారు. దాంతో గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నేషనల్ స్కూల్ను ఏర్పాటు చేసి, వా రికి అందుబాటులో ఫీజులు వుండేలా పేడూరులో సింహపురి పేరుతో ఇంటర్నేషనల్ స్కూల్ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్లేక్లాస్ నుంచి సెవంత్ క్లాస్ వరకు ప్రారంభించాము. దశలవారీగా అప్గ్రేడ్ చేస్తాము.

ప్రశ్న: విద్యా ప్రమాణాలు ఏస్థాయిలో వుంటాయి ?

జవాబు: అంతర్జాతీయ స్థాయిలో వుంటాయి. అత్యుత్తమ స్థాయిలో విద్యా ప్రమాణాలను అం దించడమే తన ముందున్న ఏకైక లక్ష్యం. ఈ విషయంలో రాజీ పడడం అంటూ వుండదు.

ప్రశ్న : సిబిఎస్ఇ సిలబస్పై మీ ఉద్దేశం ఏమిటీ.?

జవాబు : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) అనేది ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్కు భారతదేశంలో జాతీయ స్థాయి విద్యా మండలి. జాతీయ లక్ష్యాలకు అనుగు ణంగా విద్యలో నాణ్యమైన ప్రమా ణాలను సాధిం చేందుకు ప్రణా ళికలను



సిద్ధం చేయడం, టీచర్ల వృత్తిపర మైన సామర్థ్యాలను నవీకరించడం, సాధికారత కార్యక్రమాలను నిర్వహించడం వం టి అంశాలు సిబిఎస్ఇ సిలబస్లో వుంటాయి.

ప్రశ్న : విద్యతోపాటు ఏయే రంగాలలో ప్రోత్సహిస్తారు.?

జవాబు : విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తాము. విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ముఖ్యంగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతున్న క్రికె ట్, టెన్నీస్, వాలీబాల్, స్కేటింగ్, ఫుట్బాల్, స్వి మ్మింగ్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, మార్షల్ ఆర్ట్స్, టేబుల్ టెన్నీస్, ఆర్చరీ (విలువిద్య) తదితర క్రీ డల శిక్షకుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుంది.

ప్రశ్న: సౌకర్యాలు ఎలా వుంటాయి.?

జవాబు : స్మార్ట్ బోర్డులతో బ్రైట్ ఎయిర్ కండి షన్డ్ తరగతి గదులు, అద్భుతమైన లైబ్రరీ, కెరీర్ మార్గదర్శక సెల్, కంప్యూటర్ ల్యాబ్, అద్భుతమైన క్రీడా సౌకర్యాలు, విశాలమైన క్యాంపస్, బహుళ ప్రయోజన కార్యాచరణ బ్లాక్ తదితర సౌకర్యాలను కల్పించడం జరిగింది. అంతేకాక క్లోజ్డ్ సర్క్యూట్ కెమరా (సిసి)ల నిఘాలో క్యాంపస్, తరగతి గదులు వుంటాయి. క్రమ శిక్షణను అలవర్చడం ద్వారా ర్యాగింగ్కు అవకాశం లేకుండా చూస్తాము. ఆరోగ్యం, శుభ్రతకు ప్రాధాన్యత వుంటుంది. ఇందుకోసం నిత్యం క్లీన్గా మరుగు దొడ్లను వుంచ డం, అర్హులైన వైద్యులు, నర్సుల పర్య వేక్షణ, వినోదంతో పాటు విహార యాత్ర లకు కూడా



ప్రాధాన్యత ఇస్తాము.

ప్రశ్న : విద్యార్థులకు ఇంకేమి అవసరమని గుర్తించారు.?

జవాబు : అన్ని అంశాలలో కూడా ప్రపంచ స్థాయిలో రాణించాలన్నదే తమ ఆలోచన. అంతే కాక నేటి సమాజంలో ప్రపంచ పౌరసత్వం కోసం విద్యార్థులను సిద్ధం చేసే విద్యా అనుభవాన్ని అందించాలన్న అవసనాన్ని గుర్తించడం జరిగింది. ఆ మేరకు కృషి చేస్తున్నాము.

ప్రశ్న: విద్యార్థులకు విరామం వుంటుందా ?

జవాబు : విద్యార్థులకు వారంతంలో విరామ ముంటుంది. అలాగే భారీ సైజ్ స్క్రీన్పై ప్రజాధరణ పొందిన చలన చిత్రాల ప్రదర్శన, ముఖ్య మైన క్రీడా సంఘటనల ప్రొజెక్షన్, నెలకు ఒకసారి వార్డెన్ల పర్యవేక్షణలో స్కూల్ బస్సులో బోధన సిబ్బందితో కలసి విహార యాత్రలు నిర్వహిం చడం ద్వారా విద్యార్థులకు విరామం కల్పిస్తాము.

ప్రశ్న : లక్ష్యాలను ఎలా అధిగమిస్తారు.?

జవాబు : తమంతట తామే అత్యుత్తమంగా రా ణించేందుకు ప్రోత్సహించడం, అందుకు అవస రమైన అభ్యాస వాతావరణాన్ని అందివ్వడం, అంతేకాక శాశ్వత విలువల గురించి తెలియజే యడం, తద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసి, అనుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేస్తాము.



ప్రశ్న : ఇంకేమైనా ఆలోచనలు వున్నాయా ?

జవాబు : ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తిం పు పొందిన భారతీయ సంస్కృతిపై పిల్లలకు అ వగాహన క లిగించడం జరుగుతుంది. ఇందుకోసం భారతీయ సంస్కృతి విలువ లు, వాటి స్వరూపం, అలాగే గ్లోబల్ డీమెన్షన్, సమర్థత కలిగిన పాఠ్యాంశాలను అందివ్వడం, భారతదేశ సంస్కృతిని తెలిపే విధంగా పాఠశాల వాతావరణాన్ని సృష్టించడం జరిగింది. మరి ముఖ్యంగా ఈ 21వ శతాబ్ధపు సవాళ్ళను ఎదుర్కొనేందుకు అవసరమైన ఆత్మ విశ్వాసాన్ని కలిగిం చేందుకు, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించే కృషి చేస్తాము.

ప్రశ్న: ఫీజులు ఎలా వుంటాయి.?

జవాబు : తమ సింహపురి ఇంటర్నేషనల్ స్కూ ల్లో ఫీజులు సామాన్యులకు సైతం అందుబా టులో వుంటాయన్నా రు. అంతేకాక సెంట్రల్ సిలబస్తో ప్రతి సబ్జెక్టులో ఎంతో నైపుణ్యం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన వి ద్యాబోధన సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రత్యేకత అని ఛైర్మన్, కరస్పాండెంట్ శివకుమార్ తెలిపారు.

ప్రశ్న : ఛైర్పర్సన్ పదవి పట్ల మీ ఫీ ల్ ఏమిటీ :

జవాబు : చాలా సంతోషంగా వుంది.

ప్రశ్న : ఛైర్పర్సన్ పదవి ఎలా వరించింది.?

జవాబు : అమ్మవారి అనుగ్రహంతోనే ఛైర్ పర్సన్ పదవి వరించింది.

ప్రశ్న : ఛైర్ పర్సన్గా మీ ఆశయం ఏమిటీ ?

జవాబు : అమ్మవారి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అ భివృద్ధి చేయడమే ఏకైక ఆశయం.

ప్రశ్న : అభివృద్ధికి నిధులు ఎలా సమకూరుస్తారు ?

జవాబు : భక్తులు, దాతల సహకారంతో..



శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ ముఖద్వారం

'జ్వాలాముఖి' ఆలయానికి ఎంతో ప్రత్యేకత..

- శ్రీ జ్వాలాముఖి ఆలయ ఛైర్పర్సన్ రాజేశ్వరి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయం హిమాచల్ ప్రదేశ్లోని కాంగ్రా జిల్లాలో ఉన్న ఒక ముఖ్యమైన శక్తిపీఠం. నిరంతరం మండుతున్న తొమ్మిది జ్వాలలు ఈ ఆలయం ప్రత్యేకత. తోటపల్లిగూడూరు మండలం వరిగొండలో వెలసిన ఈ ఆలయం 51 శక్తిపీఠాలలో ఒకటిగా పరిగణించబడుతోంది. అత్యంత ప్రసిద్ది చెందిన శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయం నూతన ఛైర్పర్సన్తో ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న : ఆలయంలో ప్రత్యేకతలు ఏ మిటి ?

జవాబు : శాఖోపశాఖలుగా పెరిగిన పెద్ద వట వృక్షం క్రింద అనేక మండ పాలు, ఉపాలయాలతో అలరారే ఈ ఆలయ చరిత్ర సుమారు నాలుగు శతాబ్దాల నాటిదిగా చెబుతారు. అసలు శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని కాంగ్రకి సమీపంలో ఉంటుంది. యాభై ఒక్క శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయ ప్రాంగ ణంలో అత్యంత ప్రశాంత సుందర వాతావరణంలో నెలకొన్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయం సందర్శ కులకు కావలసిన మానసిక శాంత తని ప్రసాదిస్తుంది.

ప్రశ్న : ఆలయాన్ని ఎవరు ప్రతిష్టించారు ?

జవాబు : నడిచే దైవంగా పేరొందిన కంచి కామ కోటి పీఠం అధిపతి శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖర స్వరస్వతి స్వామి తమ యాత్రలో ఈ క్షేత్రానికి విచ్చేశారట. అమ్మవారి రూపాన్ని వివరించి, విగ్రహ ప్రతిష్టాపనకు ముహూర్తం కూడా నిర్ణయించారట. విగ్రహాన్ని శ్రీ శ్రీ శ్రీ జయేంద్ర సరస్వతి స్వామి వారి చేతుల మీదగా ప్రతిష్ట పెద్ద స్వామి నిర్ణయించిన ముహూర్తానికి జ రిగింది.



ప్రశ్న : పూజలు ఇప్పటి నుంచి ప్రా రంభం అయ్యాయి ?

జవాబు : ప్రతిష్ట జరిగినప్పటి నుంచి శ్రీ జ్వాలాముఖి అమ్మవారి అర్చా రూపాన్ని భక్తులు పూజించుకుంటూ వస్తున్నారు.

ప్రశ్న : ఆలయం అభివృద్ధి ఎప్పుడు ప్రారంభం అయ్యింది ?

జవాబు : గత రెండు దశాబ్దాల నుంచి ఆలయ అభివృద్ధి, నిర్మాణాలు చోటు చేసుకొన్నాయి.

ప్రశ్న : ఏయే ఉత్సవాలు నిర్వహిస్తారు?


జవాబు : ముఖ్యంగా నవ రాత్రి ఉ త్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. అలాగే వినాయక చవితి, శ్రీరామ నవని, శివరాత్రి, ఉగాది, శ్రీ కృష్ణ జన్మాష్టమి, శ్రీ సుబ్రమణ్య షష్టి ఇలా అన్ని హిందూ పర్వదినాలలో విశేష పూజలు నిర్వహిస్తారు. వేలాదిగా భక్తులు పాల్గొంటారు.

ప్రశ్న : ఈ ఆలయంలోని విశిష్టత ఏమిటి ?

జవాబు : శ్రీ జ్వాలాముఖి అమ్మవా రి ఆలయం మండప స్తంభాల మీద చెక్కిన "ఎలి " నోట్లో తిరిగే రాతి బం తి ఒక అద్భుత నిర్మాణ విన్యాసం. ఇది చాలా అరుదుగా కలిపించే శి ల్పకళా విన్యాసం. అతి కొద్ది ఆల యాలలోనే కనిపిస్తుంది.

ప్రశ్న : భక్తులకు ఎటువంటి వసతులు కల్పిస్తారు ?

జవాబు : పూజల కోసం దూర ప్రాం తాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యా ర్థం విశ్రాంతి గదులు నిర్మిస్తాము. ని త్య ప్రసాదాలు పంపిణీకి కృషి.



శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయం

ప్రశ్న : పదవి గడువు ముగిసేలోగా ఏమి చేయాలనుకొంటున్నారు ?

జవాబు : వరిగొండ గ్రామస్తులు, భ క్తుల కోరిక మేరకు విశాలమైన ఆల య ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మిచేందుకు కృషి చేస్తా.

ప్రశ్న : ఆలయంలో పూజల సమయాలు ఏమిటీ?

జవాబు : పూజారులు ఆలయం ప క్కనే నివసిస్తుంటారు. కాకపోతే ని ర్ణయించిన సమయాలలోనే ఆల యాన్ని తెరుస్తారు.

ప్రశ్న : జ్వాలాముఖి అమ్మవారి ఆలయంపై మీ కోరిక ?

జవాబు : సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, మాజీ మంత్రి సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో జ్వాలాముఖి అమ్మ వారి ఆలయాన్ని జిల్లాలోనే ప్రముఖ ఆ ధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తన ముఖ్య ఉద్దేశమని ఛైర్పర్సన్ రాజేశ్వరి "ప్రజాశక్తి"కి తెలియజేశారు.